


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జులు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 312 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 15 - జులై - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## ప్రశాంత్ కిశోర్ సంపద ఎంత తెలుసా? భార్య ఆయనకంటే ధనవంతురాలు!

### ప్రశాంత్ కిశోర్ ఆస్తుల విలువ రూ.96 కోట్లు



ఢిల్లీ,: బీహార్‌లోని బంకిపూర్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.96 కోట్లకు పైగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో రూ.22.19 కోట్ల విలువైన చరాస్తులు, రూ.73.87 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని తెలిపారు.

## ' మోదీ జీ.. నా తనయుడి కేసును కాగితంగానే మిగిలిపోనివ్వకండి'



పూణే: మహారాష్ట్రలోని పూణేలో రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తాజాగా బాధితుడి తల్లి రాఖీ అగర్వాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఓ భావోద్వేగ లేఖ రాశారు. తన కుమారుడి హత్యకు కారణమైన వారికి కఠిన శిక్ష పడేలా చూసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ప్రధానిని వేడుకున్నారు.

## సింగరేణికి పట్టిన శని ఆ రెండు పార్టీలే.. దోచుకుతిన్నారు



- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సింగరేణిని దోచుకుతిన్నాయన్న కిషన్ రెడ్డి
- సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టేశారని ఆరోపణ
- సింగరేణిని కాపాడుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



## కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?: బండి సంజయ్

- ★ ఒవైసీ కాలేజీ చెరువులో లేదని నమ్మించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందన్న బండి సంజయ్
- ★ ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధిని మారుస్తోందని విమర్శ
- ★ నచ్చని వారిని టార్గెట్ చేసుకుని దాడులు చేయడం సరికాదని హితవు

## ఆ పాటతో ఒకరు సీఎం అయ్యారు.. అందుకే నాకు కోపం: కవిత ఆసక్తికర వ్యాఖ్యలు

- 'వెంకట్రామయ్య గారి తాలూకా' ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న కవిత
- చిన్న సినిమాలకు, నిర్మాతలకు అండగా ఉంటామని కల్వకుంట్ల కవిత హామీ
- భవిష్యత్తులో అధికారంలోకి వస్తే కొత్త సినీ పాలసీ తెస్తామని ప్రకటన
- 'మూడు రంగుల జెండా' పాటతో ఒకరు సీఎం అయ్యారంటూ ఆసక్తికర వ్యాఖ్య
- రాష్ట్రాలు విడిపోయినా తెలుగు ప్రజలమంతా ఒక్కటేనని పిలుపు



హైదరాబాద్, : చిన్న సినిమా నిర్మాతలకు తమ పార్టీ అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో తమకు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం లభిస్తే వారికి మేలు చేసేలా కొత్త సినీ విధానాన్ని తీసుకొస్తామని కల్వకుంట్ల కవిత అన్నారు. అదే సమయంలో ఇటీవలి ఎన్నికల్లో ఓ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసినంతగా ప్రజాదరణ పొందిన పాటకు సంగీతం సమకూర్చిన

# అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు: రేవంత్ రెడ్డి

- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని వినతి
- 2028 జూన్ 2 నాటికి వరంగల్ విమానాశ్రయం సిద్ధం చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- కాకతీయ సంస్కృతి ఉట్టిపడేలా వరంగల్ ఎయిర్‌పోర్ట్ డిజైన్ ఉండాలని సూచన
- వేగంగా భూసేకరణ పూర్తి చేయడంపై తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించిన కేంద్రం



హైదరాబాద్, : అభివృద్ధిని రాజకీయాలతో ముడిపెట్టకూడదని, రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితం కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు వరంగల్ కేంద్రంగా ఉంటుందని, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌తో పాటు ఇతర పరిశ్రమల రాకతో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నందున విమానాశ్రయం ఎంతో కీలకమని ముఖ్యమంత్రి... కేంద్రమంత్రికి వివరించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే టెండర్లు పిలిచి,

## అవమానించారు.. క్షమాపణ చెప్పాల్సిందే రాహుల్ గాంధీకి మెల్‌బోర్న్ నిర్వాహకుల ఘాటు లేఖ

- 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' సభపై కాంగ్రెస్ ఆరోపణలను ఖండించిన నిర్వాహకులు
- సభకు వచ్చినవారు కిరాయి జనం కాదని, స్వచ్ఛందంగా పాల్గొన్నారని స్పష్టీకరణ
- 'పెయిడ్ క్రౌడ్' వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని రాహుల్, ఖర్గేలకు డిమాండ్
- ప్రధానిపై విమర్శలు చేయొచ్చు కానీ, ప్రవాస భారతీయులను అవమానించడం సరికాదన్న నిర్వాహకులు
- రాజకీయాల్లోకి ప్రవాస భారతీయులను లాగొద్దని బహిరంగ లేఖలో విజ్ఞప్తి



ఢిల్లీ,: ఆస్ట్రేలియాలో జరిగిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమానికి హాజరైన వేలాది మంది ప్రవాస భారతీయులను 'కిరాయి జనం' (పెయిడ్ క్రౌడ్) అని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ కార్యక్రమ నిర్వాహకులు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకుని, ఆస్ట్రేలియాలోని భారత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జులై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం కోసం 30,000 మందికి పైగా ప్రవాస భారతీయులు తరలివచ్చారు. ఆస్ట్రేలియాలో ఒక విదేశీ నేతకు లభించిన అతిపెద్ద స్వాగతాల్లో ఇది ఒకటిగా నిలిచింది. అయితే, ఈ కార్యక్రమానికి హాజరైన వారిని బీజేపీ లేదా భారత ప్రభుత్వం డబ్బులిచ్చి సమీకరించిందని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారు.



## ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం: పొన్నం ప్రభాకర్ కాళేశ్వరం కుంగిపోవడానికి

## రాయలసీమలో రూ.3,100 కోట్ల పెట్టుబడి.. 700 మందికి ఉద్యోగాలు.. నేడే లోకేశ్ శంకుస్థాపన



- కడప జిల్లాలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ విస్తరణకు రంగం సిద్ధం
- రూ.3,100 కోట్ల భారీ పెట్టుబడితో రెండో ప్లాంట్ నిర్మాణం
- కొత్తగా 700 మందికి ఉద్యోగాలు, ప్రభుత్వానికి ఏటా రూ.325 కోట్ల ఆదాయం

అమరావతి,: ప్రజా ప్రభుత్వ పాలనలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యంగా కడప జిల్లాలో పెట్టుబడుల వెల్లువ కనిపిస్తోంది. ఇప్పటికే సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ వంటి కీలక ప్రాజెక్టులు జిల్లాలో కొలువుదీరుతుండగా, తాజాగా మరో భారీ పరిశ్రమ విస్తరణకు అంకురార్పణ జరగనుంది. జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం,

## పనికిరాని నిబంధనలు రద్దు చేయండి!: ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,:ప్రభుత్వ పాలనలో వేగం పెంచేందుకు, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన ఆయన, అవసరం లేని, పాతబడిపోయిన 'బిజినెస్ రూల్స్'ను సంస్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు.

# చంద్రబాబు సర్కార్‌కు మానవత్వం ఉందా?: వైఎస్ జగన్

- ★ బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదు
- ★ విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార కుటుంబాలను ఆయన పరామర్శించారు
- ★ వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు..
- ★ ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు
- ★ బాధితులకు రూ.కోటి చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- ★ మన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం
- ★ వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం



విశాఖపట్నం: బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. బోటు ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు.. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. "ఈ నెల 1న ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. కేవలం పది మైళ్ల దూరంలోనే ఘటన జరిగింది. జులైన 4న చిన్నా ఫోన్‌చేసి ఇంటికొస్తున్నామని చెప్పాడు. దురదృష్టవశాత్తు పోన్ చేసిన కాసేపటికే బోటు ప్రమాదం జరిగింది. ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం జరిగిందని అధికారులకు మెసేజ్ చేశారు. రాత్రి 10:30కి కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టారు. వెంటనే స్పందిస్తే గంటల్లోనే మత్స్యకారులు దొరికేవారు. వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? వైసీపీకి సోమిరెడ్డి సవాల్



అమరావతి,: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ఇప్పుడు కొత్త డ్రామాకు తెరలేపిందని, ఐదేళ్ల పాలనలో వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు సమీక్షల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులపై తాము చేసిన ఖర్చు, వైసీపీ హయాంలో జరిగిన నిర్లక్ష్యంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈరోజు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు.

రాయలసీమ లిఫ్ట్‌పై ఇప్పుడు డ్రామాలు

2020లోనే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్) పనులపై స్టే ఇచ్చిందని సోమిరెడ్డి గుర్తుచేశారు. "అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అల్లుడు, మంత్రి హరీశ్ రావు తామే 18 లేఖలు రాసి, కేసులు వేసి ఆర్ఎల్ఐఎస్ పనులను ఆపించామని ఆనాడు 'నమస్తే తెలంగాణ' పత్రికలో గొప్పగా చెప్పుకున్నారు. మరి, కేసీఆర్‌తో స్నేహంగా ఉన్న జగన్.. ఆ స్టేను నాలుగేళ్ల పాటు ఎందుకు ఎత్తివేయించలేకపోయారు? ఇప్పుడు అధికారం కోల్పోయాక 'గొడ్డలి పార్టీ' నాయకులు సమీక్షలు, రౌండ్ టేబుల్ సమావేశాల పేరుతో కొత్త నాటకాలు ఆడుతున్నారు. ఈ సమీక్షలు మీ తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకుని, ఐదేళ్లలో మీరేం చేశారో ఆత్మపరిశీలన చేసుకోండి" అని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

ఖర్చులో పోలికే లేదు

టీడీపీ ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై ఉన్న చిత్తశుద్ధికి ఖర్చు చేసిన నిధులే నిదర్శనమని సోమిరెడ్డి పేర్కొన్నారు. "మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 24 నెలల్లోనే ప్రాజెక్టులపై రూ. 12,484 కోట్లు ఖర్చు చేశాం. మరో రూ. 10 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ మీరు 2019 నుంచి 2024 వరకు

## ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ



ఆంధ్రప్రదేశ్ పాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నామని, డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్) ఆధారంగా ప్రభుత్వ పాలనను ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన ప్రకటించారు. అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. ఈ సరికొత్త విధానం ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (కేపీఐ)

## ప్రశాంత్ కిశోర్ సంపద ఎంత తెలుసా? భార్య ఆయనకంటే ధనవంతురాలు!

మొదటి పేజి తరువాయి

ఇందులో రూ.22.19 కోట్ల విలువైన చరాస్తులు, రూ.73.87 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన భార్య జాహ్నవి దాస్ పేరిట రూ.89.51 కోట్ల చరాస్తులు, రూ.12.42 కోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో వెల్లడైంది. నామినేషన్ దాఖలు చేసే ముందు సోన్‌పూర్‌లోని బాబా హరిహర్‌నాథ్ ఆలయంలో ప్రశాంత్ కిశోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఇది కేవలం తన నామినేషన్ మాత్రమే కాదని, నేరచరిత ఉన్న నేతలు అధికారానికి దూరం కావాలనే రాజకీయ మార్పు కోసం చేస్తున్న పోరాటమని వ్యాఖ్యానించారు. అఫిడవిట్‌లో తనపై నమోదైన కేసుల వివరాలను కూడా ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. పరువునష్టం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, మోసం వంటి ఆరోపణలతో మొత్తం ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు. అయితే వీటిలో ఏ కేసులోనూ ఇప్పటివరకు అభియోగాలు నమోదు కాలేదని పేర్కొన్నారు. అలాగే తనపై రూ.5.77 కోట్ల బ్యాంకు రుణం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ప్రశాంత్ కిశోర్‌కు ఘజియాబాద్‌లో రెండు ఫ్లాట్లు, మరో రెండు ఫ్లాట్లలో 50 శాతం వాటా ఉంది. పట్నాలోని పాటలీపుత్ర కాలనీ, ఢిల్లీలోని వసంత్ విహార్, బక్సర్, స్వగ్రామంలో కూడా ఆస్తులు ఉన్నాయి. ఆయన భార్యకు గువాహటిలో రెండు ఫ్లాట్లు, ఒక బంగ్లాలో మూడో వంతు వాటాతో పాటు నోయిడాలో మరో ఆస్తి ఉంది. వేద వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రశాంత్ కిశోర్ యజమానిగా ఉండగా, ఆ సంస్థ 2024-25లో జన్ సురాజ్‌కు రూ.85 కోట్ల విరాళం ఇచ్చినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

## ' మోదీ జీ.. నా తనయుడి కేసును కాగితంగానే మిగిలిపోనివ్వకండి'

మొదటి పేజి తరువాయి

తన కుమారుడి హత్యకు కారణమైన వారికి కఠిన శిక్ష పడేలా చూసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ప్రధానిని వేడుకున్నారు. గత జూన్ 18న కేతన్‌తో వివాహం జరగాల్సిన సియా గోయల్ తన ప్రియుడు చేతన్ చౌదరితో కలిసి కేతన్‌ను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించి, వారిని అరెస్ట్ చేశారు. కేతన్ మృతిచెందిన 20 రోజులకే, ఆ బాధను తట్టుకోలేక అతని తాత కన్నుమూశారు. దీనిపై రాఖీ అగర్వాల్ ఆవేదన వ్యక్తం చేస్తూ, కొద్దిరోజుల వ్యవధిలో తమ కుటుంబం రెండు తరాలను కోల్పోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రతిరోజూ తమ ఇల్లు కేతన్ జ్ఞాపకాలతో ?ప్రతిధ్వనిస్తోందని ఆమె కన్నీరుమున్నీరయ్యారు. తాము ఎటువంటి ప్రత్యేక సదుపాయాలు ఆశించడం లేదని, కేవలం సత్వర న్యాయం మాత్రమే కావాలని ఆమె ఆ లేఖలో కోరారు. కాగా ఇప్పటికే కేతన్ తండ్రి విశాల్ అగర్వాల్ కూడా ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. దోషులకు చట్ట ప్రకారం కఠినమైన శిక్ష పడేలా ప్రధాని వ్యక్తిగతంగా చొరవ చూపాలని బాధితుని తల్లి విజ్ఞప్తి చేశారు. కేతన్ హత్య కేసును కేవలం కాగితంగానే మిగిలిపోనివ్వకండి' అని లేఖలో విన్నవించారు.

## సింగరేణికి పట్టిన శని ఆ రెండు పార్టీలే.. దోచుకుతిన్నారు

హైదరాబాద్, : తెలంగాణకు గుండెచప్పుడు లాంటి సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి నిలువునా ముంచేశాయని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ పాలకులు పోటీపడి మరీ సింగరేణిని తమ సొంత ఖజానాలా వాడుకున్నారని మండిపడ్డారు. కార్మికుల చెమట వాసన తెలిసిన సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టి, ఇప్పుడు దాని భవిష్యత్తును పూర్తిగా అంధకారంలోకి నెట్టేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సింగరేణి నుంచి బొగ్గు కొనుగోలు చేసి, విద్యుత్ వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను తుంగలో తొక్కిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం సుమారు రూ. 30 వేల కోట్ల బకాయిలు పెట్టిపోతే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి మరో రూ. 24 వేల కోట్లు జోడించిందని మండిపడ్డారు. ఇలా మొత్తం రూ. 54 వేల కోట్ల కార్మికుల కష్టార్జితాన్ని అప్పులపాలు చేసి, సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి తోశారని ఆరోపించారు. కేసీఆర్ తన హయాంలో సింగరేణి బోర్డును ఉత్సవ విగ్రహంగా మార్చి, టెండర్ల పేరుతో భారీ దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. రాజకీయాలు చేయడానికి తాను ఇక్కడికి రాలేదని, సింగరేణిని కాపాడుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకులు సంస్థ ఆదాయాన్ని ఫుట్‌బాల్ మ్యాచ్‌లు వంటి అనవసరమైన వాటికి మళ్లించారని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ హయాంలో సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించి కార్మికులకు అసలైన భరోసా కల్పించామన్నారు. సింగరేణి మనుగడ కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా కేంద్రం అండగా నిలబడుతుందని, కార్మికుల ప్రయోజనాలను కాపాడి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?: బండి సంజయ్



హైదరాబాద్, : ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం, అందరికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణలపై ఎందుకు చూపించడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా? లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళ్లు పరీక్షించాక కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని కాగితాల మీద చెప్పే ప్రభుత్వం... ఆచరణలో మాత్రం పేదలకు ఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఎంఐఎం లీడర్లకు మరో న్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. నచ్చిన వారిని వదిలేసి, నచ్చని వారిపై ఎంపిక చేసుకుని మరీ దాడులు చేయడం సరికాదని హితవు పలికారు. చెరువుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఈ ద్వంద్వ వైఖరిని పక్కనబెట్టాలని డిమాండ్ చేశారు.

## ఆ పాటతో ఒకరు సీఎం అయ్యారు.. అందుకే నాకు కోపం: కవిత ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



అదే సమయంలో ఇటీవలి ఎన్నికల్లో ఓ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసినంతగా ప్రజాదరణ పొందిన పాటకు సంగీతం సమకూర్చిన చరణ్ అర్జున్‌పై తనకు కాస్త కోపం ఉందని సరదాగా ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించాయి. దినేశ్ కుమార్, దివిజ ప్రభాకర్ జంటగా నటించిన 'వెంకట్రామయ్య గారి తాలూకా' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చిత్ర సంగీత దర్శకుడు చరణ్ అర్జున్‌ను కవిత ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన అద్భుతమైన సంగీతాన్ని అందిస్తారని కొనియాడుతూ.. "చరణ్ అర్జున్ స్వరపరిచిన 'మూడు రంగుల జెండా' పాట ఒక వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసింది. అంతటి శక్తిమంతమైన పాటను అందించినందుకు ఆయనపై నాకు కాస్త అలక, కోపం వున్నాయి" అని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సినిమా పాటలు కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. సినిమా టైటిల్ 'వెంకట్రామయ్య గారి తాలూకా' ప్రస్తావన రాగా, 'తాలూకా' అనే పదం తెలంగాణలో అంతగా వాడుకలో లేదని కవిత అన్నారు. ఈ పేరు విన్నప్పుడు కాస్త భిన్నంగా అనిపించినా, భౌగోళికంగా రాష్ట్రాలు విడిపోయినా తెలుగు ప్రజలంతా ఒక్కటేనని, మనమంతా కలిసి ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఇరు ప్రాంతాల సంస్కృతులను పరస్పరం గౌరవించుకున్నప్పుడే భాష, సంస్కృతి నిలబడతాయని, తెలుగు చిత్రసీమ మనందరినీ కలిపే ఒక గొప్ప మాధ్యమంగా ఉండాలని పిలుపునిచ్చారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లపై కవిత తన ప్రసంగంలో ప్రధానంగా దృష్టి సారించారు. "తమిళ, కన్నడ పరిశ్రమల మాదిరిగా మన దగ్గర చిన్న నిర్మాతలకు, థియేటర్లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేవు. ఎంతో ప్రతిభ ఉన్నా సరైన అవకాశాలు దక్కడం లేదు. ఓటీటీల రాకతో మేలు జరుగుతుందని ఆశించినా, అవి కూడా పూర్తిగా వ్యాపార ధోరణిలోనే నడుస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు అమ్మి, సర్వస్వం పణంగా పెట్టి సినిమాలు తీసే చిన్న నిర్మాతలు బాగుంటేనే చిత్ర పరిశ్రమ మనుగడ సాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. "చిన్న నిర్మాతలకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుంది. భవిష్యత్తులో మాకు అధికారం వస్తే, తప్పకుండా చిన్న చిత్రాలకు ప్రయోజనం చేకూరేలా సరికొత్త సినీ విధానాన్ని రూపొందిస్తాం" అని కవిత హామీ ఇచ్చారు. కుటుంబ బంధాల నేపథ్యంలో తెరకెక్కిన 'వెంకట్రామయ్య గారి తాలూకా' చిత్రంలో దినేశ్ కుమార్ హీరోగా, ప్రముఖ నటుడు ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. సతీశ్ ఆవాల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానుంది.

## రాయలసీమలో రూ.3,100 కోట్ల పెట్టుబడి.. 700 మందికి ఉద్యోగాలు.. నేడే లోకేశ్ శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి



జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం చిన్నకొమెర్ల వద్ద ఉన్న దాల్మియా భారత్ సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ జులై 15 శంకుస్థాపన చేయనున్నారు. రూ.3,100 కోట్ల భారీ పెట్టుబడితో ఈ విస్తరణ పనులు చేపట్టనున్నారు. రెండు నెలల వ్యవధిలోనే మంత్రి లోకేశ్ ఇదే నియోజకవర్గంలో రెండోసారి పారిశ్రామిక కార్యక్రమానికి హాజరు కావడం గమనార్హం. ఈ ఏడాది మే 22న కొండాపురం మండలంలో 'సెయిల్' సౌర విద్యుత్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఇప్పుడు దాల్మియా సిమెంట్ విస్తరణతో ఈ ప్రాంత పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుంది.

ఉత్పత్తి సామర్థ్యం, ఉద్యోగాల్లో భారీ పెరుగుదల

దాల్మియా సిమెంట్ సంస్థ రూ.3,100 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ విస్తరణ ద్వారా ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం మైలవరం ప్లాంటులో ఏటా 2.5 మిలియన్ టన్నుల క్లింకర్, 3.6 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతోంది. కొత్త ప్లాంట్ విస్తరణ పూర్తయ్యాక క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యం 6.1 మిలియన్ టన్నులకు, సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 9.6 మిలియన్ టన్నులకు చేరనుంది. ఈ విస్తరణ కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా భారీగా పెంచనుంది. ఇప్పటికే ఉన్న ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 950 మంది ఉపాధి పొందుతుండగా, ఈ విస్తరణతో కొత్తగా మరో 700 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. దీంతో మొత్తం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 1,650కి చేరుకుంటుంది. ఈ ప్రాజెక్టు వల్ల రవాణా, లాజిస్టిక్స్ వంటి అనుబంధ పరిశ్రమల్లోనూ అదనపు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

ప్రభుత్వ ఖజానాకు పెరగనున్న ఆదాయం

ఈ భారీ పరిశ్రమ విస్తరణతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం దాల్మియా సంస్థ పన్నులు, మైనింగ్ రాయల్టీల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.102 కోట్లు చెల్లిస్తోంది. ప్రతిపాదిత విస్తరణ పూర్తయితే ఈ ఆదాయం ఏకంగా రూ.325 కోట్లకు పెరుగుతుందని అంచనా.

పర్యావరణ హితమే లక్ష్యంగా 'గ్రీన్ ఇండస్ట్రీ'

దాల్మియా సంస్థ రెండో దశ విస్తరణ పనులను కేవలం వాణిజ్యపరంగానే కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా అత్యుత్తమ ప్రమాణాలతో 'గ్రీన్ ఇండస్ట్రీ'గా తీర్చిదిద్దనుంది. పరిశ్రమకు అవసరమైన విద్యుత్‌లో 80 శాతాన్ని సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక వనరుల నుంచే సమకూర్చుకోనుంది. మొత్తం ప్రాజెక్ట్ విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయనున్నారు. పరిశ్రమలో వాడిన నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో 130 అధిక సామర్థ్య బ్యాగ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయనుండటం విశేషం.

దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ సంస్థ

ఎనిమిది దశాబ్దాలకు పైగా సిమెంట్, చక్కెర, విద్యుత్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న దాల్మియా భారత్ గ్రూప్, దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. రూ.14,800 కోట్ల వార్షిక టర్నోవర్‌తో, దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 19 సిమెంట్ కర్మాగారాలు, గ్రైండింగ్ యూనిట్లను నిర్వహిస్తోంది. సుమారు 33,000 మందికి పైగా డీలర్ల నెట్‌వర్క్‌తో వినియోగదారులకు సేవలందిస్తోంది. ఈ సంస్థ భారీ విస్తరణ చేపట్టడం రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అవమానించారు.. క్షమాపణ చెప్పాల్సిందే రాహుల్ గాంధీకి మెల్‌బోర్న్ నిర్వాహకుల ఘాటు లేఖ

మొదటి పేజి తరువాయి

అయితే, ఈ కార్యక్రమానికి హాజరైన వారిని బీజేపీ లేదా భారత ప్రభుత్వం డబ్బులిచ్చి సమీకరించిందని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రవాస భారతీయులను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని నిర్వాహకులు తమ లేఖలో పేర్కొన్నారు. "ఈ కార్యక్రమం ఆస్ట్రేలియాలోని భారత సమాజం స్వచ్ఛందంగా, ఎంతో ఉత్సాహంగా చేసుకున్న వేడుక. దీనికి ఎలాంటి రాజకీయ పార్టీ లేదా ప్రభుత్వం నిధులు సమకూర్చలేదు. సిడ్నీ వంటి ఇతర నగరాల నుంచి వచ్చిన వారి కోసం 'మోదీ ఎయిర్‌వేస్' పేరుతో ఏర్పాటు చేసిన విమాన ప్రయాణాలు కూడా వాలంటీర్ల ఆధ్వర్యంలో, ప్రయాణికులు సొంత ఖర్చులతో చేసుకున్నవే" అని వారు స్పష్టం చేశారు. వృత్తి నిపుణులు, కుటుంబాలు, విద్యార్థులు, వృద్ధులు ఎంతో ఆసక్తితో, సొంత డబ్బు, సమయాన్ని వెచ్చించి ఈ చారిత్రక కార్యక్రమంలో పాలుపంచుకున్నారని నిర్వాహకులు వివరించారు. "ప్రధాని మోదీని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉంది. కానీ, ఆ విమర్శల కోసం వేలాది మంది ప్రవాస భారతీయుల స్వాతంత్ర్యాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరచడం సరికాదు. ప్రవాస భారతీయులు రాజకీయ పార్టీల చేతిలో కీలుబొమ్మలు కాదు. వారు తమ వారసత్వాన్ని జరుపుకోవడానికి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడికి స్వాగతం పలకడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు" అని లేఖలో పేర్కొన్నారు. తమ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అంగీకరించి, వాటిని వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని నిర్వాహకులు డిమాండ్ చేశారు. "దేశీయ రాజకీయాల్లో ప్రవాస భారతీయులను అనవసరంగా లాగవద్దు. మీ ఆరోపణలు వేలాది మంది వాలంటీర్ల శ్రమను, సొంత ఖర్చులతో వచ్చిన ప్రతి కుటుంబాన్ని, సెలవు పెట్టి మరీ వచ్చిన ప్రతి ఉద్యోగిని అవమానించేలా ఉన్నాయి. ఈ తప్పుడు ఆరోపణలను సరిదిద్దుకుని, మా సమాజానికి క్షమాపణ చెబుతారని ఆశిస్తున్నాం" అని వారు లేఖలో రాసుకొచ్చారు.

## ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టు సంక్షోభం, రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. నిన్న బీఆర్ఎస్ శ్రేణులు రక్తం ప్యాకెట్లతో సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని, దీనికి బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. ప్రతి గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజనీర్ల సలహాలను పాటిస్తామని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరపున సూచనలు చేస్తున్నామని తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గత సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని, బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సలహాలు ఇవ్వాలని కోరారు.

## అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే టెండర్లు పిలిచి, 2028 జూన్ 2 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధీనంలోని ఎయిర్‌పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయాన్ని కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణా సంస్థలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని కోరగా, దీనిపై తగిన ప్రతిపాదనలు అందజేయాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రం చేయనంత వేగంగా తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు.

వరంగల్ కీలకం

ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండకు వరంగల్ కేంద్ర బిందువుగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. రైలు, రోడ్డు మార్గాలతో మెరుగైన అనుసంధానం ఉండటంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి పరిశ్రమలతో ఈ నగరం మరింత కీలకంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్‌ను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలను కేవలం ఎన్నికలకే పరిమితం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వివిధ అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తమకు సహకరిస్తోందని, ఏవైనా సమస్యలు ఉంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏదైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని ఆయన వివరించారు.

## చంద్రబాబు సర్కార్‌కు మానవత్వం ఉందా?: వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు. ఈనెల 5న చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడారు. తప్పుడు జరిగింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ నివేదిక అంతా తప్పుల తడక. చంద్రబాబు ప్రభుత్వానికి మానవత్వం ఉందా?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఘటన జరిగిన వెంటనే ఒక్క అధికారి రాలేదు. ఉత్తరాంధ్ర మంత్రులు ఒక్కరు కూడా రాలేదు. బాధితులను ఫిషరీష్ మంత్రి కూడా పరామర్శించలేదు. బాధితుల వద్దకు మంత్రులను పంపాలని సీఎంకు తెలియదా?. రాత్రికి రాత్రే స్పందిస్తే మత్స్యకారులు బతికేవారు. ఎక్స్ గ్రేషియా కింద అరకొర సాయం చేశారు. బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఏడుగురు మత్స్యకారులకు కుటుంబాలకు పరిహారం అందాలి.

5 లక్షలు ముష్టి వేస్తున్నావా.. ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు, కొత్త ఇల్లు

మన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం. గతంలో మా ప్రభుత్వంలో మత్స్యకారులకు భరోసా ఉండేది. 2018 పాదయాత్రలో మత్స్యకారులకు ఇచ్చిన మాట నెరవేర్చాం. పాక్‌లో చిక్కుకున్న మత్స్యకారులను సేఫ్‌గా తీసుకొచ్చాం" అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం. మరో 6 ఫిష్ ల్యాండ్‌పనులు కూడా చేపట్టాం. ఈ రోజు ఫిషింగ్ హార్బర్‌లను స్కామ్‌లతో అమ్మేస్తున్నారు. ఏపీలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. ప్రభుత్వ స్కూల్ పిల్లలకు బుక్స్, యూనిఫాంలు లేవు. రాష్ట్రంలో రైతు రోడ్డెక్కే పరిస్థితి ఉంది. ప్రజలతో బాబు చెలగాటమాడుతున్నారు" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? -వైసీపీకి సోమిరెడ్డి సవాల్

మొదటి పేజి తరువాయి

కానీ మీరు 2019 నుంచి 2024 వరకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? వైసీపీ నేత, ఉరవకొండ ఇన్‌ఛార్జ్ విశ్వేశ్వర్ రెడ్డే స్వయంగా తమ ప్రభుత్వ హయాంలో సీమకు ఏమీ చేయలేకపోయామని అంగీకరించారు. దీన్నిబట్టి చూస్తే రాయలసీమకు ద్రోహం చేసింది ఎవరో స్పష్టమవుతోంది" అని విమర్శించారు.

చరిత్ర టీడీపీది.. విధ్వంసం వైసీపీది

తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, వాటిని అత్యధికంగా పూర్తి చేసింది స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు అని సోమిరెడ్డి గుర్తుచేశారు. "జగన్ రెడ్డి జీఓ 365 పేరుతో రాయలసీమలోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేశారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే 39 మంది ప్రాణాలు కోల్పోయారు. కృష్ణా జలాల్లో మిగులు జలాలు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు లేఖ రాసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీమకు తీరని అన్యాయం చేశారు. జలయజ్ఞం పేరుతో మీరు చేసింది ధనయజ్ఞం మాత్రమే" అని ఆరోపించారు.

మైక్రో ఇరిగేషన్‌ను చంపేశారు

రాయలసీమ వంటి కరవు ప్రాంతానికి అత్యంత కీలకమైన మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం) పథకాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సోమిరెడ్డి మండిపడ్డారు. "చంద్రబాబు హయాంలో 5 ఎకరాల సబ్సిడీని 10 ఎకరాలకు పెంచి, డ్రిప్ ఇరిగేషన్‌లో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపాం. కానీ జగన్ రాగానే ఆ పథకాన్ని రద్దు చేశారు. దీంతో రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోయారు. పులివెందుల రెడ్లే తన వద్దకు వచ్చి ఈ విషయం అడుగుతున్నారని అప్పటి వ్యవసాయ మంత్రి కన్నబాబు జగన్‌తో చెప్పినా, 'నీ పని నువ్వు చూసుకో' అని విసుక్కున్నారంటే సీమ రైతులపై ఆయనకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది" అని సోమిరెడ్డి అన్నారు.

కూటమి ప్రభుత్వం కార్యాచరణ

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని సోమిరెడ్డి తెలిపారు. "నిర్వీర్యమైన పోలవరం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టాం. కృష్ణా డెల్టాకు నీళ్లు లేకపోతే పట్టిసీమ ద్వారా 7 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నాం. రూ. 35,313 కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చంద్రబాబు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిజాయతీగా, కష్టపడి పనిచేస్తున్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు రాయలసీమ పేరు ఎత్తే అర్హత కూడా లేదు" అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

దీనివల్ల రాష్ట్రంలోని వివిధ రంగాల్లో నమోదయ్యే వృద్ధి రేటును, ప్రగతిని ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో గమనించేందుకు వీలుంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి, మనల్ని మనం సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు ఆస్కారం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.


## ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ

మొదటి పేజి తరువాయి

ఈ సరికొత్త విధానం ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (కేపీఐ) బేస్డ్ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తామని పయ్యావుల వివరించారు. దీనివల్ల రాష్ట్రంలోని వివిధ రంగాల్లో నమోదయ్యే వృద్ధి రేటును, ప్రగతిని ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో గమనించేందుకు వీలుంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి, మనల్ని మనం సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు ఆస్కారం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సాకారం చేసుకునేందుకు ఈ నెలవారీ ఆర్థిక నివేదికలు ఎంతగానో ఉపకరిస్తాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## పనికిరాని నిబంధనలు రద్దు చేయండి!: ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

మొదటి పేజి తరువాయి



ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు సరైన నాయకత్వంతో పనిచేస్తేనే ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు చేరతాయని స్పష్టం చేశారు. టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ఇూ) 20 శాతం వృద్ధి సాధించిందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలన్నారు.

దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా మార్చాలి

దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఈ ఆలయాల పరిసరాల్లో ఆర్థిక, పర్యాటక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. అదేవిధంగా, ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి నడిచేలా చూడాలని, బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ సేవల ప్రమాణాలను పెంచాలని, రాష్ట్రంలో యూరియా కొరత రాకుండా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి క్రౌడ్ సోర్సింగ్

ప్రభుత్వానికి వచ్చే అన్ని ఫిర్యాదుల స్వీకరణకు 'క్రౌడ్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అర్జీని మానవీయ కోణంలో పరిశీలించి, వేగంగా పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ జాబితాలో చేర్చారని, ఇలాంటి వివాదాలను పరిష్కరించడం ద్వారా ఎన్నో అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు. శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారంతో ప్రభుత్వానికి రూ.900 కోట్ల విలువైన భూమి రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర వర్చువల్‌గా పాల్గొనగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష అనంతరం, ఆర్టీజీఎస్ రూపొందించిన 'గవర్నెన్స్ డట్ నెవర్ స్లీప్స్' మాసపత్రికను సీఎం ఆవిష్కరించారు.

## చెట్నిహళ్లి జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ లో గోల్డ్, సిల్వర్ సాధన



మంత్రాలయం,శివసూర్య, జూలై 14:అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో విజయవాడ ఎస్.వి.ఆర్.ఎం.సి హైస్కూల్ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంత్రాలయం మండలం చెట్నిహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.47 విభాగంలో లలితగోల్డ్ మెడల్ సాధించగా, 63ఎస్త్ర విభాగంలో ప్రతిభ సిల్వర్ మెడల్ సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ తెలిపారు."పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించడం మాకు ఎంతో గర్వకారణం. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో మేము విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. రాబోయే రోజుల్లో వీరిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి మరింత కృషి చేస్తాం"బిఅని వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహ అన్నారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు సుజాత, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహగారు అభినందించారు.

## మంత్రాలయం జెడ్పిహెచ్ఎస్ విద్యార్థుల పతకాల పంట



మంత్రాలయం,శివసూర్య, జూలై 14:ఈ నెల 11, 12, 13 తేదీల్లో విజయవాడ ఎస్.వి.ఆర్.ఎం.సి ఉన్నత పాఠశాల ఆవరణలో అమరావతి పవర్ ఎత్తడం సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ ఎత్తడం పోటీల్లో మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతంగా రాణించారు.

**బంగారు పతకాలు - 2**

43 కిలోల విభాగంలో మౌనిక, 59 కిలోల విభాగంలో వెన్నెల. మౌనిక మోకాళ్లపై ఎత్తడం, బల్లపై ఎత్తడం, నేలపై నుండి ఎత్తడం మూడు విభాగాల్లో కలిపి బంగారు పతకం సాధించింది.

**వెండి పతకాలు - 6**

రాజేశ్వరి 43 కిలోలు, సుల్తానా 46 కిలోలు, ఎన్.శివ 63 కిలోలు, టి.ఉరుకుందు 53 కిలోలు, టి.వెంకటేష్ 66 కిలోలు, వి.శ్రీరామ్ 56 కిలోలు

**కాంస్య పతకాలు - 4**

ఆదిలక్ష్మి 38 కిలోలు, ఫాతిమా 43 కిలోలు, వై.నరసింహ 53 కిలోలు, ఎన్.శివకుమార్ 59 కిలోలు, టి.హనుమేష్ 46 కిలోలు." పాఠశాల నుండి ఇన్ని పతకాలు సాధించడం చాలా గొప్ప విషయం. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలే ఇందుకు కారణం. ప్రభుత్వం క్రీడలకు మరింత ప్రోత్సాహం అందిస్తే మన విద్యార్థులు ఖచ్చితంగా ఒలింపిక్స్ వరకు వెళ్తారు. మేము వారికి అన్ని విధాలుగా శిక్షణ అందించడానికి సిద్ధంగా ఉన్నాం"అని వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర నరసింహ రాజు తెలిపారు.విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాధ్యతాయుత ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

## ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు : ఎమ్మెల్యే



మంత్రాలయం,శివసూర్య, జూలై 14:ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఈ నెల 24వ తేదీ వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ పొడిగించినట్లు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అత్యంత విలువైనదని అన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఇంకా మిగిలి ఉన్న ఓటర్లను బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో గుర్తించాలని సూచించారు. వందకు వంద శాతం ఓటర్ల నమోదు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు."ఓటు హక్కు తొలగిపోవడం చిన్న విషయం కాదు. అది ఒక పౌరుడి ప్రజాస్వామ్య హక్కు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత, పేరు తొలగిపోయిన వారు, చిరునామా మారిన వారందరి వివరాలను సేకరించి ఈ నెల 24 లోపు నమోదు చేయాలి. బిఎల్ఏలు, నాయకులు, కార్యకర్తలు అందరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలి"బిబి అని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గారు అన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఎవరూ వెనుకబడకుండా చూడాలని ఆయన కోరారు.

## మంత్రాలయంలో టీడీపీ హవా... వైసీపీకి గట్టి షాక్




మంత్రాలయం, శివసూర్య, జూలై 14:మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జోరు కొనసాగుతోంది. మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో పెద్దకడుబురు మండలం కంబళదిన్నె గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.మంత్రాలయం మండలం మాధవరం లోని టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీలర్ ఉలిగప్ప, నాగేంద్ర, శంకర్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు."రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ పాలనపై నమ్మకంతోనే ప్రజలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ విజయయాత్ర కొనసాగుతోంది. ప్రజల విశ్వాసమే మా బలం. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది"అని ఎన్.రాఘవేంద్ర రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో యోసేపు, ప్రసంగి, ఆదాము, జయపాల్, ఆనంద్, దావీదు, గుంటప్ప, సైమన్, యువరాజు, జక్రయ్య, రాజన్న, సురేష్, యాకోబ్, యేషయ్య, మనోహర్, దేవదాసు, నాగేష్, మిఖాయేలు, పౌలయ్య, స్వామిదాస్, బజారి, అనిల్, కిరణ్, బి.దావూద్, చిన్నోడు, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల బీమా సద్వినియోగం చేసుకోవాలి



మంత్రాలయం,శివసూర్య, జూలై 14:రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పంటల బీమా పథకాలను ప్రతి అర్హుడైన రైతు సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సూచించారు.ప్రత్తి, వేరుశనగ, టమోటా పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం వర్తిస్తుందని, రైతులు జూలై 15వ తేదీలోపు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఇండస్ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుతో నిర్దేశించిన ప్రీమియంను చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి, మొక్కజొన్న, కందులు, జొన్న, ఆముదం, ఎర్ర మిరప, కొర్ర, సజ్జలు, ఉల్లి పంటలకు బీమా వర్తిస్తుందని అన్నారు. వరి మినహా అన్ని పంటలకు జూలై 31లోపు, వరి పంటకు ఆగస్టు 15లోపు టాటా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ప్రీమియం చెల్లించి పథకంలో చేరాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే లక్ష్యంతో పంటల బీమా వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. నియోజకవర్గంలోని వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు అవసరమైన సహకారం అందించాలి"బిబి అని ఎన్.రాఘవేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు.రైతులందరూ చివరి తేదీలకు ముందే సమీప కామన్ సర్వీస్ సెంటర్ లో ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకంలో నమోదు చేసుకుని, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందాలని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రాఘవేంద్ర రెడ్డి నాయకత్వానికి మద్దతు



మంత్రాలయం,శివసూర్య, జూలై 14:ఇటీవల మాధవరం లో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనల మేరకు మంత్రాలయం నియోజకవర్గంలో వర్గ విభేదాలు లేకుండా అందరూ ఏకతాటిపైకి వస్తున్నారు.ఇందులో భాగంగా కోసిగి మండలం దిద్ది గ్రామంలో ఉన్న టీడీపీ మరో వర్గానికి చెందిన నాయకులు మాధవరం టిడిపి కార్యాలయంలో తలారి హనుమంతు, పైగేరి హనుమయ్య, జోక్కుల ఈశ్వరయ్య, చాకలి నీలప్పతో పాటు సుమారు 20 మంది కార్యకర్తలు మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి నాయకత్వానికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంపై విశ్వాసంతో, పార్టీ బలోపేతం కోసం ఇంచార్జి నేతృత్వంలోనే కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాం"అని తెలిపారు.అనంతరం దిద్ది గ్రామ నాయకులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డికి, టీడీపి యువ నాయకుడు ఎన్.రాకేష్ రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి తమ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్, నాడిగినేని మహాదేవ, దిద్ది సర్పంచ్ ఆంజనేయ్య, జోక్కుల రామిరెడ్డి, పైగేరి శివారెడ్డి, పెద్ద తిక్కయ్య, ఉసేని తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ సిటీ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్టుకు సంబంధించి మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు,శివసూర్య,జూలై 14: డ్రోన్ సిటీ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్టుకు సంబంధించి మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపిఐఐసి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ మొదటి దశ పనులను, గుట్టపాడు సమీపంలో అభివృద్ధి చెందుతున్న నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీ×జణజ) ప్రాజెక్టు పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్రోన్ సిటీలో చేపడుతున్న మౌలిక వసతుల పనుల పురోగతిపై ఏపీఐఐసీ అధికారులను అడిగి తెలుసుకుని, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం చేపడుతుండగా, తొలి దశలో 120 ఎకరాల విస్తీర్ణంలో రహదారులు, డ్రైన్లు, కల్వర్టులు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం గుట్టపాడు సమీపంలో అభివృద్ధి చెందుతున్న నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీ×జణజ) ప్రాజెక్టు పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. 2,621 ఎకరాల విస్తీర్ణంలో మూడు సంవత్సరాల కాలపరిమితితో అమలవుతున్న ఈ ప్రాజెక్టులో రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతులతో పాటు కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (జజ్ఞూ), సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఞూ) నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. మూడేళ్ల ప్రాజెక్టులో భాగంగా మొదటి సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు వివరించగా, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రాజెక్టును వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రోన్ సిటీ, ఎన్ఐసీడీసీ ప్రాజెక్టులు కర్నూలు జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి కీలకంగా మారనున్న నేపథ్యంలో, మౌలిక వసతుల పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపి ఐ ఐ సి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత వైమానిక దళంలో ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్) మరియు అగ్నివీర్ వాయు పోస్టుల భర్తీ: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు గడువు ముగిసే లోపు దరఖాస్తు చేసుకుని సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



కర్నూలు,శివసూర్య,జూలై 14:దేశ సేవ చేయాలనే బలమైన సంకల్పం ఉన్న నిరుద్యోగ యువతకు భారత వైమానిక దళం (ఞూఖీ) లో చేరేందుకు ఒక సువర్ణావకాశం లభించిందని కర్నూలు జిల్లా కలెక్టర్ తెలిపారు. సికింద్రాబాద్, బోయిన్‌పల్లిలోని 12వ ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ రిక్రూటింగ్ అధికారి గ్రూప్ కెప్టెన్ జి. శ్రీనివాస ప్రసాద్ నుంచి అందిన అధికారిక ఉత్తర్వుల ప్రకారం, వైమానిక దళంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వెల్లడించారు. ఈ ప్రత్యేక రిక్రూట్‌మెంట్ ద్వారా వైమానిక దళంలో శాశ్వత క్యాడర్ కింద ఎయిర్‌మెన్ - మెడికల్ అసిస్టెంట్ పోస్టులను మరియు అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ వాయు పోస్టులను భర్తీ చేయనున్నారని తెలియజేశారు. అగ్నిపథ్ నిబంధనల ప్రకారం అగ్నివీర్ వాయుగా ఎంపికైన అభ్యర్థులు 4 సంవత్సరాల పాటు సేవలు అందించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వారి ప్రతిభ మరియు శారీరక సామర్థ్యం ఆధారంగా గరిష్టంగా 25 శాతం మంది అభ్యర్థులను శాశ్వత క్యాడర్‌లోకి నియమించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలిచిన అర్హులైన అభ్యర్థులు కేవలం అధికారిక వెబ్‌పోర్టల్ ద్వారా మాత్రమే తమ పేర్లను ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరించారు. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 06 జూలై, 2026 రోజున ఉదయం 11:00 గంటలకు ప్రారంభమవుతుందని, దరఖాస్తులను సమర్పించడానికి 26 జూలై, 2026 రాత్రి 11:00 గంటల వరకు ఆఖరి గడువుగా నిర్ణయించారని పేర్కొన్నారు.

### అభ్యర్థులకు ముఖ్య గమనికలు నిబంధనలు:

అడ్మిట్ కార్డ్ తప్పనిసరి: వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, అధికారికంగా ప్రొవిజనల్ అడ్మిట్ కార్డ్ (గ్రతీశీజబంఱశీఅఖ్రీ ానుఎఞ ఝతీస) పొందిన అభ్యర్థులను మాత్రమే సెలక్షన్ టెస్ట్‌కు అనుమతిస్తారని తెలిపారు.ఈ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎటువంటి దళారులను నమ్మవద్దని, కేవలం రిక్రూట్‌మెంట్ పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఎంపికలు జరుగుతాయని స్పష్టం చేశారు.కర్నూలు జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా గరిష్ట ప్రయోజనం చేకూరాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు గడువు ముగిసే లోపు (26 జూలై, 2026) దరఖాస్తు చేసుకుని భారత వైమానిక దళంలో చేరే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

అదనపు సహాయం కొరకు సంప్రదించండి:

చిరునామా: 12 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, భారత వైమానిక దళం, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ - 500011.ఫోన్ నంబర్లు: 044-27758212, మొబైల్: 8449969279

ఈమెయిల్: defender-rollers@gov.in

## చిలకలదోన కళ్లుదేవకుంటలో పొలంబడి



మంత్రాలయం,శివసూర్య,జూలై 14:మండలంలోని చిలకలదోన కళ్లుదేవకుంట గ్రామంలో వ్యవసాయ అధికారి గణేశ్, ఏడీఏ మహమ్మద్ ఖాద్రి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పంటకు ఎకరానికి రూ.2,000, వేరుశనగ పంటకు రూ.560 ప్రీమియం చెల్లించి ఈ నెల 15వ తేదీలోపు బీమా చేయించుకోవాలని సూచించారు. గడువు తేదీ దాటిన తర్వాత అవకాశం ఉండదని, అర్హులైన ప్రతి రైతు సమీప కామన్ సర్వీస్ సెంటర్ లో నమోదు చేసుకోవాలని కోరారు.వర్షాలు సరిగా లేకపోవడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విత్తనం మొలకెత్తిన తర్వాత తేమను కాపాడుకోవడానికి పొలంలో గడ్డి, పొట్టు వేయాలని తెలిపారు. అనంతరం పంట పొలాలను పరిశీలించిన అధికారులు పత్తి, వేరుశనగ పంటల్లో చీడపీడల నివారణకు సమీకృత సస్యరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. పంటకు నానో యూరియా స్ప్రే చేస్తే ఎరువు ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని చెప్పారు. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం లేదా సాయంత్రం వేళల్లోనే పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు."ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే నష్టాన్ని తట్టుకునేందుకు పంటల బీమా ఒక్కటే రైతుకు భరోసా. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలి. అధికారులు ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారు"బిఅని వ్యవసాయ అధికారి గణేశ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ బి అధికారులు, రోడ్ కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలి.

జలగరి అశోక్.



అయిజ (శివసూర్య )అయిజ మండలం మేడికొండ రోడ్ లో జరిగిన ప్రమాదానికి కారణమైన ఆర్ అండ్ బి ఎస్ సి పైన మరియు జిల్లా యంత్రాంగం పైన మరియు రోడ్ కాంట్రాక్టర్ పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని బీజేపీ సినియర్ నాయకులు జలగరి అశోక్ డిమాండ్ చేశారు.ఐజ మేడికొండ రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితెలిపిన బీజేపీ సినియర్ నాయకులు జలగరి అశోక్.నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనలో ఉండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది.నియోజకవర్గంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదం స్థలాన్ని సందర్శించకపోవడం చాలా బాధాకరం.గత 13 సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండడం కారణంగానే ఎన్నో ప్రమాదాలు రిగి ఎంతో మంది ప్రాణాలు పోవడం జరిగింది. కానీ పాలకులు మరియు ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం ఈ ప్రమాదాలకు కారణం.భారతీయ జనతా పార్టీ ఐజ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం గురించి ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగింది,కానీ ఇక్కడ ఉన్న జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం వలన ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు పోవడం జరిగింది.భారతీయ జనతా పార్టీ ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యాన్ని మరియు జిల్లా యంత్రాంగం రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోకపోవడం వల్లనే ఈరోజు ఇద్దరు ప్రాణాలు పోవడం జరిగింది. అలాగే ఈ రోడ్డు ప్రమాదానికి కారణమైనటువంటి ఆర్ అండ్ బి ఎస్ సి పైన మరియు జిల్లా యంత్రాంగం పైన మరియు రోడ్డు కాంట్రాక్టర్ పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి వారిపైన క్రిమినెంట్ చర్యలు తీసుకోవాలని మరియు రోడ్డుని వెంటనే నిర్మాణం పూర్తయ్యే విధంగా కలెక్టర్ గారు స్పందించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నామని జలగరి అశోక్ తెలిపారు.

## భక్తులకు ఉచిత వైద్య సేవలు.



పంచముఖి (శివసూర్య )రాయచూరు జిల్లా పూర్ణిమ ఆయుర్వేదిక్ వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో,భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో 300 మంది భక్తులకు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. వైద్య విద్యార్థి బృందాన్ని దేవస్థానం కమిటీ మరియు ఆలయ పూజారులు పంచముఖి ఆంజనేయ స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు, పాపన్న గౌడ ప్రదీప్ నాయక్ స్నేహ నాయక్, శ్రీహరి పవన్ కళ్యాణ్ తదితర వైద్య బృందం పాల్గొన్నారు.

## పంటల బీమాను ప్రభుత్వమే భరించాలి



మంత్రాలయం,శివసూర్య, జూలై 14:ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో వర్షభావం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో అన్నదాతలు సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది... కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రైతులు వెంటనే పంటల వారీగా నిర్ణయించిన పంటల బీమా నగదు చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించింది. అయితే ఇప్పటి కే రైతు లు పెట్టుబడులు పెట్టి పూర్తి గా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి తరుణంలో బీమా నగదు చెల్లించాలని అన్నదాతల పై భారం వేయడం సరికాదని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు.....గత ప్రభుత్వం లో కరోనా కష్టాలు ఉన్నప్పటికీ రైతు లు సాగు చేసిన పంటలకు ప్రభుత్వమే బీమా చేయించే దని గుర్తు చేశారు. అన్నదాతలకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం ఇలాంటి భారం మోపడం సరికాదని హెచ్చరించారు... ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వం లో మాదిరిగా నే ఈ ప్రభుత్వం కూడా పంటల బీమా రైతు లతో కాకుండా ప్రభుత్వమే చెల్లించాలని కోరారు..

## పాఠశాలల్లో పోలీసు అవగాహన కార్యక్రమాలు నేరాలపై విద్యార్థులకు దిశానిర్దేశం



మంత్రాలయం,శివసూర్య, జూలై 14: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంత్రాలయం, మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలోను, మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాధవరం ఎస్సై వై.విజయ్ కుమార్ ఆధ్వర్యంలోను ఈ కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్న పిల్లలపై, మహిళలపై జరిగే నేరాలు, ఆటపట్టించడం వంటి చర్యలకు సంబంధించిన శిక్షల గురించి వివరించారు. బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు. అలా చేస్తే బాల్య వివాహాల నిషేధ చట్టం కింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి తెలియజేస్తూ 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలా చేస్తే జైలు శిక్ష, జరిమానా విధిస్తామని తెలిపారు. ఆటోలలో నిర్ణీత సంఖ్యకు మించి ప్రయాణించరాదని కూడా చెప్పారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కంప్యూటర్, మొబైల్ ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిన్న యక్కలూరులో పంచాయతీ కార్యాలయం, విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి





: మండల పరిధిలోని చిన్న యక్కలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని,విలేజ్ క్లినిక్‌ను తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో సమావేశమై వారి యోగక్షేమాలను,స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ సేవలు,ప్రాథమిక వైద్యం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ కార్యాలయాలను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మరియు నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దవడుగూరులో వైఎస్సార్‌సీపీ నాయకుడిపై టీడీపీ శ్రేణుల దాడి అనాగరికం: మాజీ సమన్వయకర్త వి.ఆర్. రామిరెడ్డి



పెద్దవడుగూరు/తాడిపత్రి జూలై 13: ఇటీవల శనివారం నాడు టీడీపీ నాయకుల చేతిలో దాడికి గురై గాయపడిన పెద్దవడుగూరు మండలం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గూడూరు సూర్యనారాయణ రెడ్డిని వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త వి.ఆర్.రామిరెడ్డి సోమవారం పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.అనంతరం వి.ఆర్.రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..70 ఏళ్లు పైబడిన నియోజకవర్గ స్థాయి వృద్ధ నాయకుడైన గూడూరు సూర్యనారాయణ రెడ్డిపై భౌతిక దాడులకు దిగడం అనాగరిక,అమానుష చర్య అని తీవ్రంగా ఖండించారు.ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే "కర్ర లేని వానిని గొర్రె కరిచినట్లు" చందంగా తయారయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు.కర్ర పెత్తనంతో,భయాందోళనలు సృష్టించి పెద్దవడుగూరు మండలాన్ని చేజిక్కించుకోవాలనుకోవడం ఎండమావుల్లో నీళ్లు వెతికినట్లే అవుతుందని ప్రత్యర్థులను హెచ్చరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాంతి,సహనం,అహింసా సిద్ధాంతాలతో ఆవిర్భవించిన ఏకైక అతిపెద్ద ప్రజా పార్టీ అని ఆయన గుర్తుచేశారు.భవిష్యత్తులో అదే శాంతియుత మార్గంలోనే ఇటువంటి శక్తులకు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు.ఇకపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వి.ఆర్.రామిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జి.ఓ. నెం. 396ను వెంటనే రద్దు చేయాలి డాక్యుమెంట్ రైటర్స్, స్టాంప్ వెండర్ల డిమాండ్



కందుకూరు జూలై 13 ఆరాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 396 ద్వారా రిజిస్ట్రేషన్ శాఖ సేవలను ప్రైవేటీకరించి, ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు అనుబంధంగా పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు మరియు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ జి.ఓ. అమలులోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు మరియు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు ఐదు లక్షల కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తూ కందుకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సోమవారం పెన్‌డౌన్ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జి.ఓ. నెం. 396ను రద్దు చేసి, డాక్యుమెంట్ రైటర్లు మరియు స్టాంప్ వెండర్ల ప్రయోజనాలను పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.అలాగే తమ సమస్యను ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేయడంలో మీడియా ప్రతినిధులు సహకరించాలని డాక్యుమెంట్ రైటర్లు మరియు స్టాంప్ వెండర్లు కోరారు.

## స్నేహితుని పేరు మీద జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ నిర్మించిన మిత్రబృందం.

వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి..





పోలవరం జులై 13 పోలవరం మండలం జగన్నాథపేట గ్రామంలోని పురాతన వినాయకుని ఆలయం వద్ద కృష్ణారావు పేట సొసైటీ మాజీ డైరెక్టర్ కీర్తిశేషులు కనకల వెంకట కన్నారావు జ్ఞాపకార్థం ఆయన స్నేహితుడు విప్పర్తి రంజిత్ కుమార్, మరియు మిత్ర బృందం సత్య సాయి మంచినీరు ట్యాంకును నిర్మించారు. తమ స్నేహితుడు కీర్తిశేషులు కనకల వెంకట కన్నారావు జన్మదినం సందర్భంగా సోమవారం నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాపోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి పాల్గొని వాటర్ ట్యాంకు ను ప్రారంభించి మంచినీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు గ్రామస్తులు సమక్షంలో కన్నారావు బర్త్ డే కేకును కట్ చేశారు.వేసవిలో ప్రజల దహనాన్ని తీర్చడానికి స్నేహితుడి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ వాటర్ ట్యాంక్ ఆలయానికి వచ్చే వారికి, బాటచారులకు, గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి అన్నారు. స్నేహితుని పేరుమీద వాటర్ ట్యాంక్ నిర్మించిన విప్పర్తి రంజిత్ కుమార్, మరియు మిత్ర బృందంకు ఎంపీపీ, గ్రామస్తులు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి,విప్పర్తి రంజిత్ కుమార్,మజ్జి వాసు,రాజు,వెంకటేశ్వర రావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..


## పోలవరం రైతులు, ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు వినతిపత్రం..

అందజేసిన పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ



పోలవరం జులై 13 పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును సోమవారం ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పోలవరం రైతులు, ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ వినతిపత్రం అందజేశారు.పోలవరం గవర్నమెంట్ హాస్పటల్ నందు 100 పడకల ఆసుపత్రిగా చేస్తామని బిల్డింగ్ మొదలుపెట్టి సగంలో ఆపివేసినారు. హాస్పటల్ నిర్మాణము పూర్తిచేసి ప్రజలుకు అన్ని సౌఖర్యములు ఉండేలాగ దయాలసిస్, ఐ సి యూ ఏర్పాటు చెయ్యలని,పోలవరం గ్రామములో గోదావరి నీటిని శుద్ధిజలాలుగా చేసి పోలవరం గ్రామపంచాయితీ ప్రజలకు త్రాగునీరు ఇప్పించవలెనని, పోలవరం అఖండగోదావరి రింగ్బండ్ను సుందరీకరణ చేసి టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దవలెనని, రైతులకు కృష్ణారావుపేట నుండి బాడవ పొలములకు పోవుటకు బాడవ రోడ్డును మెటల్ మరియు గ్రావెల్ రోడ్డుగా వేయాలని,కొత్తపట్టిసం గ్రామ చివర నుండి హుకుంపేట స్కూలుకు వెళ్ళేందుకు జిల్లా పరిషత్ రోడ్రు,గూటాల శివారు నుండి గోపవరం వరకు క్వారీ రబ్బీస్ గ్రావెల్ రోడ్డు వెయ్యవలెనని, గోదావరి వరదలు వచ్చినపుడు కడెమ్మస్లూయిస్ దగ్గర వర్షపు నీరు నిలిచిపోవడంతో రైతులు నష్టపోతున్నారని చిన్న మినిలిఫ్ట్ పంపును ఏర్పాటు నీరు గోదావరిలోకి తరలించే విధముగా ఏర్పాటు చేసి వేలాది ఎకరములు పంటలు నష్టపోకుండా తగిన ఏర్పాటు చెయ్యవలెనని, 2015 సం.రంలో మొదలుపెట్టిన పట్టిసం మిని ఎత్తిపోతల పథకం పోలవరం కన్నాపురం రోడ్డు వద్ద మొదలుపెట్టి ఆగిపోయిన స్కీమును తిరిగి పునరుద్ధరణ చెయ్యవలెనని. యీ స్కీము వల్ల సుమారు 2000 ఎకరముల ఆయకట్టుకు నీరు అందుతాదని, రైతులు ప్రజలు సమస్యలను వివరిస్తూ సమస్యలను పరిష్కరించేందుకుయుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేశారు. సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ తెలిపారు..

## కల్వరి అగాపే చర్చిలో మంగళవారం అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధన




మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ జూలై 13-యర్రగొండపాలెం పట్టణంలోని తిరుమలగిరి కాలనీలో చర్లోతాండ వెళ్లే రహదారిపై ఉన్న కల్వరి అగాపే చర్చిలో మంగళవారం అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధన నిర్వహించనున్నట్లు చర్చి ఫౌండర్ పాస్టర్ జి. ఇశ్రాయిల్ తెలిపారు.ఈ ప్రత్యేక ఆరాధనకు హైదరాబాద్‌కు చెందిన రెవరెండ్ ఆర్చ్‌బిషప్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆరాధన మధ్యాహ్నం వరకు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి స్వస్థత కోరుకునే భక్తులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఆధ్యాత్మిక సందేశాలు, ప్రత్యేక ప్రార్థనలు, స్వస్థత ఆరాధన, ఆశీర్వాద ప్రార్థనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఫౌండర్ పాస్టర్ జి. ఇశ్రాయిల్ కోరారు. ప్రార్థన అనంతరం వచ్చిన వారందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేయబడినవి.

## ఈరోజు నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ పత్రికా సమావేశం నిర్వహించారు..



నరసాపురం జూలై 12ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల యూట్యూబర్ రావణ తన "ప్రశ్న" యూట్యూబ్ ఛానల్ ద్వారా యువతను ప్రలోభపెట్టి నక్సలిజం వైపు తప్పుదోవ పట్టించేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వీడియోలు చేశారని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పై చేసిన ఆరోపణల నేపథ్యంలో యూపీఏ చట్టం కింద అతడిని అరెస్టు చేసి 14 రోజుల పాటు నెల్లూరు సెంట్రల్ జైలుకు రిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు.ఇలాంటి వ్యక్తికి వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దతు ఇవ్వడం ద్వారా ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేసిన విధ్వంసక పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగిన



గుణపాఠం చెప్పి 11 స్థానాలకు పరిమితం చేశారని, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు మరింత స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ దేసినీడి గంగాధర్, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు, గంట కృష్ణ వాతాడి రమేష్ , గన్నబతుల దుర్గాప్రసాద్ మరియు నియోజకవర్గ నాయకులు జనసైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

## కోడి వ్యర్థాలతో పెంచుతున్నక్యాట్ ఫిష్, ఇతర చేపలను పెంపకం చేస్తున్న వ్యక్తుల పైన అధికారులు చర్యలు తీసుకోవాలి

పల్నాడు జిల్లా డీఆర్వో కు వినతిపత్రం అందజేసిన నాయకులు.



నరసరావుపేట: జులై-13 ప్రజా ఆరోగ్యాలను కాపాడవలసిన అధికారులు చోద్యం చూసే పరిస్థితి నెలకొని ఉందని, భారత ప్రభుత్వం నిషేధించిన 'క్యాట్ ఫిష్' పెంపకం చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి శివార్లలో వ్యవసాయ భూములను తవ్వేసి సుమారు 8 భారీ చెరువులు ఏర్పాటు చేసి యధేచ్ఛగా ప్రమాదకరమైన క్యాట్ ఫిష్‌లను పెంచుతూన్నారు. అదేవిధంగా వినుకొండ పరిసర ప్రాంతాలతో పాటు మరి కొన్ని నియోజకవర్గాల్లో ఇదేవిధంగా జరుగుతుందని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో కె. అద్దెయ్యకు నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్యాట్ ఫిష్ కు మేతగా కుళ్ళిన కోళ్లు, వ్యర్థాలు, జంతు కళేబరాలు పెడుతున్నారు.ఈ క్యాట్ ఫిష్ పెంపకం వల్ల జరిగే అనర్థాలను గుర్తించిన భారత ప్రభుత్వం దీనిపై ఎప్పుడో ఉక్కుపాదం మోపిందన్నారు. ఈ చేపలను తింటే మనుషులకు జీర్ణవ్యవస్థ పూర్తిగా నాశనమై, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదమని ఆరోగ్యశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇతర చేపలకు కూడా ఇదే విధమైన ఆహారం పెడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి దీని వెనుకాల ఎవరున్నారో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనధికారికంగా తవ్విన చెరువులను పూడ్చివేసి ప్రజల ఆరోగ్యాలను అధికారులు కాపాడాలన్నారు. పల్నాడు జిల్లా మత్స్యశాఖ జెడి ప్రసాద్ కు డీఆర్వో ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య(సిపిఐ)గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. పల్నాడు జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు బి. రాంబాబు నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టులో స్థానిక డ్రైవర్లకే 100% ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేయాలి -- ఎమ్మెల్యే లోకం నాగ మాధవిను కలిసి స్థానిక డ్రైవర్ల వినతి

మా సొంత వాహనం -- మా సొంత ఉపాధి -- 100% స్థానికులకే ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ మా హక్కు!



ప్రైవేట్ కంపెనీలపై ఆధారపడము... 100% స్థానికులకే ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ కావాలి!

భోగాపురం జూలై 13 ()అంతర్జాతీయ విమానాశ్రయంలో స్థానిక ట్యాక్సీ డ్రైవర్లు మరియు ట్యాక్సీ వాహన యజమానులకు 100 శాతం ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేసి, ట్యాక్సీ సేవల నిర్వహణ హక్కులను పూర్తిగా స్థానికులకే కేటాయించాలని కోరుతూ భోగాపురం



మండలం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన స్థానిక ట్యాక్సీ డ్రైవర్లు, ట్యాక్సీ యజమానులు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డ్రైవర్ల ప్రతినిధులు మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, విమానాశ్రయంలో ట్యాక్సీ సేవల నిర్వహణలో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ట్యాక్సీ డ్రైవింగ్ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వందలాది కుటుంబాల జీవనోపాధి ఈ నిర్ణయంపై ఆధారపడి ఉందని తెలిపారు. ప్రైవేట్ క్యాబ్ అగ్రిగేటర్ సంస్థలపై ఆధారపడకుండా, తమ సొంత వాహనాలతో స్వయం ఉపాధిని కొనసాగించేందుకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో 100 శాతం స్థానికులకే ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక యువత, ట్యాక్సీ డ్రైవర్లు మరియు వాహన యజమానుల జీవనోపాధిని పరిరక్షిస్తూ, విమానాశ్రయం ద్వారా కలిగే ఉపాధి అవకాశాల్లో స్థానికులకే ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్థానిక డ్రైవర్ల సమస్యలను శ్రద్ధగా విని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మట్ట అయ్యప్ప రామకృష్ణ రెడ్డి, మట్ట వెంకట శివాజీ రెడ్డి, సాడి చిన్నా (ఎస్.పి. వై) రెడ్డి పాల్గొని స్థానిక డ్రైవర్ల న్యాయమైన డిమాండుకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ వినతిపత్రాల కార్యక్రమం స్థానిక ట్యాక్సీ డ్రైవర్లు ట్యాక్సీ వాహన యజమానుల ప్రతినిధులు సీరపు శివాజీ, కర్రోతు రాము, దల్లి సూరి, సీరపు కామునాయుడు, కొండ సూరి, కొమ్ముజు నరేష్ ఆధ్వర్యంలో జరిగింది

## జనసేన నాయకులు వి.హెచ్.రాయుడు కి ఘన సన్మానం!!



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 13కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం, చిన్నంపల్లి గ్రామంలో జనసేన జెండా కట్ట నిర్మాణ భూమిపూజ కార్యక్రమం సందర్భంగా.కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతానికి మరియు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వి.హెచ్.రాయుడు ని చిన్నంపల్లి జనసేన నాయకులు అందరూ కలిసి శాలువతో సత్కరించి, ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వి.హెచ్.రాయుడు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరోగ్య పరిరక్షణలో తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలవాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత,ఐపిఎస్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 13(:ఆరోగ్య పరిరక్షణలో పోలీస్ క్రీడాకారులు తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్ తెలిపారు. ఇటీవల మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన ఐదవ రాష్ట్ర స్థాయిలో పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ మొదటి క్లస్టర్‌లో మొత్తం 61 పతాకాలను సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు సోమవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు



వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని పతాకాలను సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరుపున ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించడం వరంగల్ కమిషనరేట్ గర్వించదగిన విషయమని ఇందుకు పతకాలను సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో నిత్యం క్రీడల సాధనతో ఆరోగ్యంగా వుంటూ, మిమ్మల్ని అదర్శంగా తీసుకుని వారంలో మూడు నుండి నాలుగు రోజులు పాటు కొద్ది సమయాన్ని కేటాయించి క్రమశిక్షణతో తమ ఆరోగ్య పరిరక్షణకై కృషి చేసే విధంగా తోటి పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్,బాలస్వామి, ప్రభాకర్ రావు, ఏసిపి నాగయ్య, ఆర్.ఐ స్పర్జన్ రాజ్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లను యదా స్థానంలో ఉంచాలి




నారాయణపేట జూలై 1జిల్లాలో పని చేస్తున్న పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లను యధాస్థానంలో ఉంచాలని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉద్యోగులు విన్నవించారు.వర్క్ అడ్జస్ట్మెంట్ లో నుండి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ ని తొలగించాలని చూడడం సాటి కాదని పేర్కొన్నారు. ఉన్న స్థానంలోనే వారిని కొనసాగించాలని, కళా విద్యను, వృత్తి విద్యను ఉన్నత పాఠశాలలో అభివృద్ధి చెందేలా ఉన్న స్థానాన్ని కొనసాగించాలని కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.

# ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీసు రూల్ రూపొందిం చాలి

## పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ నర్సింగరావు



నారాయణపేట జూలై 13:ప్రభుత్వం ఉపాధ్యాయులు ఏకీకృత సర్వీస్ రూల్ రూపొందించాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు కోరారు.సోమవారం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మార్కెట్ లైన్ లో పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పట్టణ శాఖ అధ్యక్షురాలు వాణిశ్రీ,ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి మండల విద్యాధికారులను, లెక్చరర్ పోస్టులను డిప్యూటీఈ వో పోస్టులను ప్రమోషన్ల ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్టియు సంఘము అన్ని యాజమా న్యాల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని త్వరలోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించబడతాయని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. పి ఆర్టీయు సంఘం ఉపాధ్యాయులకు ఎ చిన్న కష్టం వచ్చినా కుటుంబం లాగా ఆదుకుంటుందని అన్నారు.ప్రభుత్వము తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం జరిగే అన్ని పోరాటాలకు పి ఆర్టీయూ సంఘం బేసరత్తుగా మద్దతిస్తుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. మూడు సంవత్సరాలగా పెండింగ్లో పెట్టిన పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమ బాట పట్టడానికి సంఘం సిద్ధంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి మండల అధ్యక్షులుఎం.రఘువీర్ ప్రధాన కార్యదర్శి ఎం. జనార్దన్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ హనీఫ్, జయంత్, సునీత పాఠశాలల ఉపాధ్యాయ బృందం వినోద్ కళ్యాణి బసవరాజ్ శశికళ పర్వీన్ అబ్దుల్ హాక్ శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జి పి ఎచ్ ఎస్ కు నూతన భవనం నిర్మించాలి

## ఎ బి వి పి



నారాయణపేట జూలై 13నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ పురాతన పాఠశాల అయిన జి.పి.ఎచ్ ఎస్ కు నూతన భవనం నిర్మించాలనీ సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భారతీయ విద్యార్థి పరిషత్, నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎ బి వి పి నాయకులు మాట్లాడుతూ నారాయణపేటలోని అతి పురాతనమైన పాఠశాల అయిన ప్రాక్టీసింగ్ ఉన్నంత పాఠశాల శివాజీ నగర్ లోని పాఠశాల60 సంవత్సరాలు నుండి ఉన్నది కానీ పురాతమైనందున అట్టి పాఠశాలను ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ నుండి యాదగిరి రోడ్డుకు మార్చాలని విద్యాశాఖవారు ఆలోచిస్తున్నారన్నారు. ఒకవేళ యాదగిరి రోడ్లోకి మార్చినట్లయితే ప్రస్తుతం ఉన్న పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల దూరం అవుతుందని భావన తో వారు పాఠశాలకు వెళ్లలేరన్నారు. దీనితో పాఠశాల విద్యార్థులుసంఖ్య ణియంగా పడిపోతుందన్నారు.ఈ పాఠశాల నిర్మాణ ప్రభుత్వము కూడా సిద్ధంగా ఉన్నది కానీ ప్రభుత్వ స్థలం లేక నిర్మాణం చేపట్టలేదన్నారు.ప్రస్తుతం పాఠశాల ఉన్న దగ్గర్లోనే ఎక్కడైనా ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలం లోనే పాఠశాల నూతన భవనం నిర్మాణము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ ,నగర కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా కృషి చేయాలి

## బూతు స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి

## బిజెపి రాష్ట్ర నేతలు నామాజీ,రతంగ్




నారాయణపేట జూలై 13::కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలనీ,బూతు స్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నూతన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నారాయణపేట మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ, రతంగ్ పాండు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి కేంద్రం రూ. 6 వేల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఉజ్వల పథకం లో భాగంగా అర్హులైన మహిళలకు ఉచిత ఎల్పిజి గ్యాస్ కలెక్షన్లు అందిస్తున్న ఘనత బిజెపికి దక్కిందన్నారు. బోగస్ ఓట్ల తొలగింపు కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ ఆర్ ద్వారా కేంద్రం గొప్ప కార్యక్రమాన్ని తీసుకోవచ్చిందని ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ పత్రంలో తమ వివరాలను నమోదు చేసి బీ ఎల్ ఓ లకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం గ్రామస్థాయి నుంచి ప్రజలను చైతన్యపరిచి హామీలు అమలు అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉందన్న విషయాన్నివివరించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కేంచే శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గోవర్ధన్ గౌడ్, వెంకట్ రాములు, సర్పంచులు నాగిరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, రాందాస్, మాజీ సర్పంచులు రామకృష్ణ, శివప్ప, అశోక్, బాల్ రెడ్డి, నరసింహులు తో పాటు మండల కార్యవర్గ క్రియాశీల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



నారాయణపేట, జూలై 13:ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నారాయణ పేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లాపాత దవాఖాన వరకు కొనసాగింది. ఈ కార్య క్రమానికి ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. సిద్ధప్ప ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని తెలిపారు. ప్రతి దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించి, ఆరోగ్యకరమైన చిన్న కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. డాక్టర్ సుధేష్ణ ప్రోగ్రామ్ అధికారి గారు మాట్లాడుతూ బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించడం వలనఆరోగ్యకరమైన,నైపుణ్యతను కలిగిన బిడ్డను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ సంక్షేమ సేవలను ప్రభుత్వ ఆరోగ్య సంస్థల ద్వారా ఉచితంగా పొందవచ్చని తెలిపారు.ర్యాలీలో పాల్గొన్న వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది " పిల్లలకు సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా నైపుణ్యంతో ఉంటాయి" "చిన్న కుటుంబం సంతోషకరమైన కుటుంబం", "కుటుంబ నియంత్రణతో ఆరోగ్యకరమైన సమాజం", "ప్రణాళికాబద్ధమైన కుటుంబమే అభివృద్ధికి పునాది" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డా సుధేష్ణ, డా. లక్ష్మీ కాంత్, వైద్యదికారి డా తిరుపతి, కోఆర్డినేటర్లు అశోక్ కుమార్, విజయ్ కుమార్, అరవింద్ కుమార్ , సురేష్ , పి ఎచ్ ఎన్ జానకమ్మ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఈ ర్యాలీ తో పాటు నారాయణపేట పట్టణంలో జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆల్బెండ జోల్ మాత్రలను పిల్లలకు వేసి ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించడం ప్రారంబించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కే సిద్ధప్ప. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం డాక్టర్ లక్ష్మీకాంత్, డాక్టర్ సుధేష్ణ, డాక్టర్ సత్య ప్రకాష్, జిల్లా కోఆర్డినేటర్లు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

## వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై(ఔటర్ రింగ్ రోడ్ నుండి వరంగల్ నగరానికి నేరుగా అనుసంధానమయ్యే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయాలను తొలగించి, వాహనాల రాకపోకలను సులభతరం చేయాలనే ఉద్దేశంతో అదనపు డీసీపీ (ట్రాఫిక్ ఒ లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టబడింది అన్నారు.గత రెండు రోజులుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ సీఐ శ్రీ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రహదారికి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న షాపుల నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులను కూడా తొలగించి రహదారిని ట్రాఫిక్‌కు అనుకూలంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు పట్టణ ప్రజలకు, ముఖ్యంగా షాపు యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా, వడ్డేపల్లి చర్చి రహదారి రానున్న రోజుల్లో 100 అడుగుల వెడల్పుతో విస్తరించనున్న నేపథ్యంలో రహదారిపై ఎలాంటి నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులు లేదా ఇతర ఆక్రమణలు ఏర్పాటు చేయరాదు. సంబంధిత నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి.-- పిట్టల వెంకన్నఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

## 20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి విజయలక్ష్మి మాత మురళి

## ఎన్యుమరేషన్ ఫారమ్‌లను తప్పనిసరిగా సమర్పించాలి



", వికారాబాద్ :వికారాబాద్ జిల్లా రాజీవ్ గృహ కల్ప,లో అంతగిరి పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కాలనీలో కౌన్సిలర్ జైదుపల్లి విజయలక్ష్మి మాత మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలకు) సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను నింపి సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు సక్రమంగా నమోదు కావడానికి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కాలనీ ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై- 1: :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల పరిష్కారం చేయాలి

## అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కు వి ఓ ఏ ల వినతి పత్రం



నారాయణపేట రాష్ట్ర జిల్లా వి ఓ ఏ ల యూనియన్, సిఐటియు పిలుపుమేరకు సోమవారం గ్రామ సంఘాలలో పనిచేస్తున్నటువంటి గ్రామ సంఘ సహాయకులు వివోఏ లు వారి న్యాయమైన డిమాండ్ల అమలు చేయాలని కోరుతూ ప్రాజెక్ట్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాబు మాట్లాడు తూ గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి గ్రామ సంఘ సహాయకులు మహిళా సంఘాలు అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నటువంటి వివోఏ లు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలు, పథకాలు విజయవంతం చేయడంలో కీలక పాత్ర ఎంతో ఉన్నదన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీతం సరిపోవడం లేదు ఏదైతే ఎలక్షన్ లో హామీ ఇచ్చిన మేరకు 18 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకరకాల యాప్లతో ఆన్లైన్ పనులు చేయడం చాలా ఇబ్బందిగా ఉన్నదన్నారు. అందుకు ఈ ప్రభుత్వం ట్యాబు, నెట్ సౌకర్యం కల్పించాలని, అలాగే వివోఏ ల కు సాధారణ భీమా జీవిత బీమా సౌకర్యం కల్పించాలని , గ్రామ సంఘాల అభివృద్ధికి 20 లక్షల స్పెషల్ ఫండు కేటాయించాలని డిమాండ్ చేశారు .ఈ మధ్యనే వచ్చిన వి ఓ ఏ ల సర్కులర్ లో గ్రామ సంఘాలలో లక్షల ఆదాయము చూపించి వేతనాలు తీసుకోవాలని ఆంక్షలు విధిస్తూ అన్ని గ్రామ సంఘాలలో అమలు కానీ పరిస్థితి ఉన్నదన్నారు. సరైన వేతనం మంజూరు చేయాలనీ న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎ పి ఎం జీవరత్నం కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, మండల అధ్యక్షులు బాబు కార్యదర్శి విష్ణు, పావని, బాలు, అనసూయ, వరలక్ష్మి, మహేశ్వరి, భాగ్యమ్మ, రాఘవేంద్ర, మారుతీ, బుగ్గప్ప, సూర్య నారాయణ, రామలింగ మ్మ,రవి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నుపరిష్కరించాలి..

## -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..



వనపర్తి ప్రతినిధి , జులై 13:ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచార ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 9 దరఖాస్తులు వచ్చాయి. నేటి ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేడం శ్రావ్య, రజనీకాంత్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై13(రంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సోమవారం రంగంపేటలోని వరంగల్ భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కేంద్రంలో అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా భరోసా కేంద్రంలో బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ, పునరావాస చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మహిళలు,చిన్నారులు, ఇతర బాధితులకు ఒకే వేదికపై అన్ని సేవలు అందించే భరోసా కేంద్రం ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి కేసును నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్శనలో క్రైమ్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, భరోసా కేంద్రం ఇన్స్ స్పెక్టర్ సువర్ణ, మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ సూర్య ప్రసాద్, భరోసా ఎస్.ఐ కిరణ్మయితో పాటు కౌన్సెలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి.

## 15న మహా ధర్నాను జయప్రదం చేయండి. తుమ్మల వీరారెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జూలై 15వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.సోమవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జిల్లా గ్రంథాలయం, మల్లు వెంకట నరసింహారెడ్డి విజ్ఞాన కేంద్రం లైబ్రరీ లో, పట్టణంలోని పలు వివిధ స్టడీ హాళ్లలో నిరుద్యోగుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి మహా ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం మనది అని యువశక్తి సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ ఎరగనట్లు నిరుద్యోగ యువత ఆశలతో రాజకీయాలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టు వేస్తుందని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్లు లేవని అన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఆశలు ఆకాంక్షలు వేలాదిమంది యువత త్యాగాలు నిరుద్యోగుల ఆత్మఫలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రము ఆవిభవించింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదివేల లో టీఆర్ఎస్ ప్రభుత్వం వంచిందని ఉద్యోగాలు ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్ లీకేజీలు పరీక్ష వాయిదాలు కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండడంతో నిరుద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన వ్యక్తం అయింది అని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిరుద్యోగ సమస్యని ప్రధాన ఆయుధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. స్వయంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో నిరుద్యోగులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే నిరుద్యోగుల బతుకు మారుతుందని భరోసా ఇచ్చారు మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఆమె చి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ హాస్టల్లో మగ్గిపోతూ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వమ్ము చేస్తుందని నోటిఫికేషన్లో రాక భవిష్యత్తుకు భరోసా లేక ఈ ప్రభుత్వంలో కూడా నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం అభివృద్ధి యువత ఆశయాల పునాదులపైనే నిలిచింది అట్లాంటి యువత భవిష్యత్తును రక్షించడం ప్రభుత్వ చారిత్రక బాధ్యత అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో జూలై 15వ తేదీన హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తుంది. ఈ మహా ధర్నాలో యువకులు పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పట్టణ కార్యదర్శి దండంపెల్లి, సత్తయ్య ,మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,జిల్లా కమిటీ సభ్యులు మల్ల మహేష్ నాయకులు ఆకారపు నరేష్, బొల్లు రవీందర్, పోలే సత్యనారాయణ ,మేడి కిరణ్ జంజిరాల శ్రీనివాస్, కిరణ్ అదిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైరా టీజీఎంఆర్ఎస్ , జేసీ బాలికల పాఠశాలకు 10 ఫ్యాన్లు విరాళం

సింగరేణి బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ జిల్లా నాయకులు షేక్. గౌసుద్దీన్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణజులై 13 : వైరా టీజీఎంఆర్ఎస్ , జేసీ గర్ల్స్--1 పాఠశాలలో పదో తరగతి చదువుతున్న షేక్ . మాహియా తండ్రి , పాఠశాల అడ్మిషన్ కమిటీ సభ్యుడు షేక్ . గౌసుద్దీన్ మైనారిటీ విద్యాసంస్థల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని , విద్యార్థినుల సౌకర్యార్థం పాఠశాలకు 10 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి. సావిత్రి , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు షేక్ . గౌసుద్దీన్ను శాలువాతో ఘనంగా సత్కరించి , వారి సేవాభావాన్ని అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అందించిన ఈ సహకారం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడుతూ , పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

## నోటిఫికేషన్ ఆధారంగా పాత పెన్షన్ విధానం వర్తింపు చేయాలి - టి ఆర్ టి ఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీ.ఓ.ఎం.ఎస్. నంబర్ 53 ద్వారా, 01-09-2004 కంటే ముందు నోటిఫికేషన్ వెలువడి ఆ తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే నియామక ప్రక్రియ ద్వారా ఎంపికైన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా అదే ప్రాతిపదికన పాత పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల స్ఫూర్తితో, 01-09-2004 కు ముందు నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని టీఆర్టీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న సిపిఎస్ ఉద్యోగుల ఆందోళనను పరిశీలించి సి పి ఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మక్తల్ సభలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

- మక్తల్ నియోజక వర్గంలో రూ. 573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు జిల్లా మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి తో కలిసి శంకుస్థాపన చేసిన కోమటి రెడ్డి



నారాయణపేట జూలై 13:రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలో హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గార్లకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్




ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు ప్రజాప్రతినిధులు కలిసి రూ.237 కోట్లతో నిర్మించనున్న మక్తల్--నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన చేసి, హ్యామ్ రోడ్ల పైలాన్‌ను మంత్రి కోమటి రెడ్డి. వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూమక్తల్ నియోజకవర్గంలో రూ.573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశాం.ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి కాక ముందు నుంచే ప్రతి సమావేశంలోమక్తల్--నారాయణపేట రహదారి గురించి ప్రస్తావిస్తూ, ఈ రోడ్డు నిర్మా ణాన్ని మంజూరు చేయాలని నిరంతరం కోరేవారని, ఆ విజ్ఞప్తికి అనుగుణంగానే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిం దని ఆయన తెలిపారు.గతంలో తాను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిగా ఉన్నానని, ఇక్కడి రహదారుల పరిస్థి తిపై తనకు పూర్తి అవగా హన ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందనీ, గత ప్రభుత్వ హయాంలోపంచాయతీరాజ్, రవాణా, ఆర్అండ్‌బీ శాఖల్లో చేపట్టిన పనులకు సుమారు రూ.40 వేల కోట్ల బకాయిలు మిగిల్చడంతో పాటు రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం రాష్ట్రంపై మోపారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రోడ్లను సరిగా అభివృద్ధి చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆయన విమర్శించారు. ఈ రోజు శంకుస్థాపన చేసిన మక్తల్--నారాయణపేట రహదారిని 12 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి, ప్రజలు కేవలం 20 నిమిషాల్లో నారా యణపేటకు చేరుకునేలా నిర్మిస్తామని తెలిపారు. రహదారి విస్తరణకు ప్రజలు సహకరించి అవసరమైన భూమిని ఇవ్వాలని, భూము లు ఇచ్చే వారికి ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందనీ, రహదారి నిర్మాణం విషయంలో అవస రమైన పరిపాలన అనుమ తులన్నింటినీ తొందరగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ను మంత్రి ఆదేశించారు. మంచి రహ దారులు ఉంటేనే పరిశ్రమలు వస్తాయనీ, వ్యాపారాలు పెరుగుతాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభి స్తాయని, అభివృద్ధికి నాణ్య మైన రోడ్లే పునాది అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలం నాటి బిల్లుల కోసం ఇప్పటికీయ కాంట్రా క్టర్లు తిరుగుతున్నా, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, అన్నిం టికి కలిపి ఏడాదికి 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, తమ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని చెప్పారు. తాము ప్రచారం కంటే పనులకే ఎక్కువ ప్రాధా న్యం ఇస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఒక్క ప్యాకే జీలో రూ. 547 కోట్లు అందు లో 4 లైన్ల రోడ్డు నిర్మాణం అంటే ఆషామాషీ కాదు అని అన్నారు. రోడ్డు వ్యవస్థ ఉంటేనే అభివృద్ధి జరుగు తుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి పట్టుదల, ఏమన్నా చేయాలన్న తపన ఉన్న నాయకుడు అని కొనియా డారు. సాగునీటి పరంగా మక్తల్ మంచి పురోగతి సాధిస్తుందని, వచ్చే ఎన్నికల నాటికి సాగునీటి వనరులు ఇక్కడ గణనీయంగా పెరుగుతాయని జూపల్లి తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే 30వేల కోట్ల తో ఇందిరమ్మ ఇండ్లను నిర్మింప చేస్తున్నా మన్నారు. ఇటీవల రోజు 1000 కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింద న్నారు. ప్రతీ నియోజక వర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మింప చేస్తున్నామని మంత్రి తెలిపారు. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజక వర్గ రూపురేఖలు మారుతాయని మంత్రి జూప ల్లి పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూమక్తల్ నియో జకవర్గంలో ఈరోజు ప్రారంభ మైన రోడ్ల నిర్మాణ పనులు చారిత్రాత్మకమైనవని అన్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల అవసరాలనే ప్రాధా న్యంగా తీసుకొని ఈ భారీ రహదారి ప్రాజెక్టులను మంజూరు చేసిందని తెలిపారు.మక్తల్ నుంచి నారాయణపేట వరకు రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా అగ్నిపరీక్షగా మారిం దన్నారు. దాదాపు పది మంది జిల్లా పాలన అధికా రులు, పలువురు ఎమ్మెల్యే లు మారినా ఈ రోడ్డు మంజూరు కాలేదని గుర్తు చేశారు.గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పిందని, కానీ నాణ్యమైన రహదారుల నిర్మాణంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పదేళ్ల పాటు మాటలు, ప్రచార ఆర్భా టాలు, రంగురంగుల హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నిర్మించిన రహదారులు కూడా నాసిర కంగా ఉండటంతో వందలాది గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల రవాణా కష్టాలు తొల గించాలనే సంకల్పంతో రూ.237 కోట్లతో మక్తల్-- నారాయణపేట నాలుగు లైన్ల రహదారిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలి పారు.మక్తల్ నియోజకవ ర్గానికి ఏ అభివృద్ధి పని కోరినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు వెంటనే సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూ రు చేస్తున్నారని, ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన మక్తల్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధి బాటలో దూసుకు పోతోందని, ప్రజలు స్వేచ్ఛ గా, గౌరవంగా జీవించే పరిస్థితులుఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.మక్తల్ అభివృద్ధి ప్రయాణాని కి ప్రజల ఆశీర్వాదం, సహకా రం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మార్కెట్ చైర్మన్ లు రాధా లక్ష్మారెడ్డి, సదా శివా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్ అండ్ బీ సీ . ఈ .వెంకటే శ్వర్ రావు, ఎస్.ఈ రాజేంద ర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య




లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. రాంచందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వికారాబాద్ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు భారీ సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి, సంక్ష?మం కోసం కృషిచేస్తున్నారని ఎండనక, వాననక విధుల్లో ఉంటున్నారని తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారని ఉద్యమం సందర్భంగా, ఆ తరువాత కూడా వందలాది మంది చనిపోయారని పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు మారిపోతున్నాయి. కానీ, జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్‌ల కింద మార్చేసి హక్కులను కాలరాసిందని కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని అటు యూనియన్ ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్ష?మ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదని చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదని అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారని అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శి ఎండి షఫీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్‌కార్డులిచ్చి ఆదుకోవాలని గత 40 ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతిన అమలుచేయాలని జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సు పాసులు ఉచితంగా ఇవ్వాలని అలాగే కొత్తగా మెట్రో పాసులను ఉచితంగా జారీచేయాలని ఇకపోతే కరోనాకు ముందు జర్నలిస్టులకు ఉన్న రైల్వే పాసుల సౌకర్యాన్ని యూనియన్ ప్రభుత్వం రద్దుచేసిందని దీన్ని పునరుద్ధరించేలా మోడీ సర్కార్‌పై ఒత్తిడి తేవాలని ఈ సమస్యలను వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

**సమస్యలు:**

1. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీచేయాలి. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ కార్డు ఇవ్వాలి. 2. ఒకే యూనియన్ నుంచి ప్రాతినిథ్యం వహించే వారిని అక్రిడిటేషన్ కమిటీల నుంచి తొలగించాలి. అందరికి సమాన ప్రాతినిథ్యం కల్పించాలి. జర్నరలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలి. 3. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నరలిస్టుకూ హెల్త్‌కార్డులివ్వాలి. కంట్రిబూషన్‌ను ప్రభుత్వమే జర్నలిస్టుల తరపున చెల్లించాలి. 4. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇండ్లస్థలాలు వెంటనే ఇవ్వాలి. యుద్ధప్రాతిపదికన ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. 5. రాత్రిపూట మహిళా జర్నలిస్టులకు పనిచేసే ప్రదేశం నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. 6. జర్నలిస్టులకు ఉచితంగా ఆర్టీసీ, మెట్రో పాసులను అందజేయాలి. 7. రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం మోడీ సర్కార్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ మాసాని వెంకటయ్య, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు హాఫీజ్, భీమ్ శాప్ప, శ్రీనివాస్, అనంతయ్య, మురళి గుప్త, కృష్ణ, ఉదయ్, కార్యదర్శులు ఏ. ఆనంద్, ఎజాజ్, జి శ్రీనివాస్, కృష్ణ, అరుణ్ రెడ్డి, నాగిరెడ్డి, తలారి జగన్, శ్రీకాంత్, రాకేష్, సంతోష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# కన్నెపల్లి గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహణ.



కౌటాల; జూలై 14, /కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి, ఉప సర్పంచ్ మోర్లె సమత-రాజు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, కుండీలు, డబ్బాలు, టైర్లు, ఇతర నీటి నిల్వ పాత్రల్లో దోమల లార్వా పెరగకుండా వాటిని శుభ్రం చేయాలని సూచించారు. నిల్వ నీటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడే పాటిస్తూ దోమల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చని సర్పంచ్ మోర్లె పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఆశా వర్కర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎలినో ప్రభావంతో వరి సాగు తగ్గింది - ప్రత్యామ్నాయ పంటలు వేయండి - వ్యవసాయ అధికారి



అశ్వరావుపేట ఆర్సి / జులై 14 : ఎలినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదవడంతో ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.దమ్మపేట రైతు వేదికలో ఈరోజు రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం వర్షాకాలంలో మండలంలో సుమారు పదివేల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు వెయ్యి ఎకరాల లోపే వరి నాట్లు వేశారని వెల్లడించారు. చెరువులు, కుంటల్లో నీరు లేకపోవడం, బోర్లలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో సాగు విస్తీర్ణం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జులై, ఆగస్టు నెలల్లోనూ ఇదే విధమైన వాతావరణ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని చెప్పారు.ఈ నేపథ్యంలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే అపరాలు, చిరుధాన్యపు పంటలను సాగు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వ్యవసాయ అధికారి దమ్మపేట ఏఈఓ అనుబాబు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై బాధ్యతగా పనిచేయాలి - మాజీ ఎమ్మెల్యే మెచ్చా



అశ్వరావుపేట ఆర్సి / జులై 14 ఎస్ఐఆర్ కార్యక్రమంపై బీఎల్ఏలతో పాటు బీఆర్ఎస్ నాయకులు కూడా బాధ్యతగా పనిచేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ నెల 24తో ప్రక్రియ ముగియనుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అందరికీ ఫారాలు అందాయా లేదా పరిశీలించాలని సూచించారు. అందకపోతే సంబంధిత అధికారితో మాట్లాడి ఫారాలు అందేలా చూడాలన్నారు. ఫారాలు అందిన వారు తప్పులు లేకుండా నింపారా లేదా చూడాలని, ఒకవేళ నింపకపోతే వారికి సహాయం చేయాలని కోరారు.నింపిన ఫారాలను జాగ్రత్తగా ఆన్ లైన్ చేశారా లేదా ఆరా తీయాలని, మాజీ మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు వ్యక్తిగత బాధ్యతగా భావించాలని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరుకు కూడా అన్యాయం జరగకుండా చూడాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

# కుక్కకాటుకు గురైన కళాశాల ప్రిన్సిపల్ ను పరామర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్



అశ్వరావుపేట ఆర్సి / జులై 14 కుక్కకాటుకు గురైన అశ్వారావుపేట వి.కె.డి.వి.ఎస్. రాజు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు ని అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా శేషుబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్, 18వ వార్డు కౌన్సిలర్ తిరుమలశెట్టి వెంకన్నబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వంగర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి మండలం/ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్ జూలై 14 వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులకు రుతుక్రమ పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతను వివరించి, అర్హత కలిగిన బాలికలు తప్పనిసరిగా టీకా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా, భీమదేవరపల్లి సర్పంచ్ కుమారస్వామి స్పాన్సర్ చేసిన శానిటరీ ప్యాడ్‌లను విద్యార్థినులకు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి సర్పంచ్ కుమారస్వామి గారు, డా. రుబీనా, డా. రహ్మాన్, ఏఎన్‌ఎం స్వరూప, జ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను రద్దు చేసి పాత విధానంలోనే ఎరువుల పంపిణీ చేపట్టాలి......

## జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్....



సత్తుపల్లి ఆర్సి / జులై 14: యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పాత విధానంలోనే రైతులకు యూరియా అందించాలని తెలంగాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ సీజన్‌లో రైతులకు యూరియా అత్యంత అవసరమయ్యే సమయంలో యాప్ ఆధారిత పంపిణీ విధానం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ లోపాలు, సాంకేతిక అంతరాయాల కారణంగా రైతులు గంటల తరబడి ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. యాప్ పనిచేయకపోవడంతో ఎరువులు అందక రైతులు పలుమార్లు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందకపోవడం వల్ల పంటల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోందని, వ్యవసాయ పనులుఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో అమలులో ఉన్న విధానంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు ఎరువులు అందేవని, ఇప్పుడు అనవసరంగా సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యాప్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతులకు సకాలంలో, సులభంగా యూరియా అందేలా పాత విధానంలోనే పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రైతు సంఘాల నాయకులు, రైతులు, వ్యవసాయ రంగ ప్రతినిధులు పాల్గొని యూరియా కొరత, పంపిణీ సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, నాయకులు గంటా శ్రీనివాసరావు అమర్లపూడి శరత్, టిడిపి నాయకులు రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాస్, సిఐటి యు నాయకులు మో రంపూడి పాండురంగారావు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు రైతు సంఘం బాల బుచ్చయ్య, మోరంపూడి వెంకట్రావు, కేశవరెడ్డి, రమణ,అరవపల్లి గోపాలరావు, వెంకటేశ్వరరావు కొత్త సత్యనారాయణ కుమారస్వామి ,వేలాద్రి, కంచర్ల వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తడికముల దాస్, చావ రమేష్ నాయకులుమహిళా సంఘం నాయకులు జాజిరి జ్యోతి చెరుకు రత్నకుమారి పుష్పవల్లి, రజిని, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రి ప్రైమరీ చిన్నారులకు ఎలక్ట్రికల్ ఆటో అందించిన ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి ఆర్సి / జులై 14 : సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ ప్రభుత్వ ప్రి ప్రైమరీ పాఠశాల చిన్నారుల ప్రయాణ సౌకర్యం కోసం నూతన ఎలక్ట్రికల్ ఆటోను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అందించారు.బుగ్గపాడు ఫుడ్ పార్క్ నూతన ఆక్వా దీపక్



కంపెనీ సహకారంతో ఈ ఆటోను సమకూర్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రి ప్రైమరీ స్కూల్ చిన్నారుల కోసం ఆటోను అందించినట్లు వారు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మాట్లాడి సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వర్ రావు, ఎంపీడీఓ నాగేశ్వరావు, బుగ్గపాడు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సెక్రటరీ, సీనియర్ నాయకులు గోపాల్ రావు, రవీంద్ర బాబు, కిసర రాంబాబు, బుగ్గపాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ రావు, ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏగేది ఎట్లా ఎలినినో పట్ల



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 14 పసిఫిక్ మహాసముద్రంలో ప్రళయ తత్వం ఏర్పడుతూ ఉంటే ఉసిగొలిపిన ఉపరితల ఉష్ణోగ్రతలచే ఏర్పడునుగా ఏలినినో ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులన్నీ మార్పు చెందుతూ ఉంటే బలహీన మగునుగా ఋతుపవనాలు భారత దేశంలోనే రుధిర పురుగుల రుతుఆరుద్ర కాలం గడిసి పోతుంటే జీవ వ్యవస్థలో జిగి తగ్గిన జీవులు జీవచ్ఛేయములే.కాగడొలె ఎండలతో కాలం కదిలి పోతుంటే ఎదగలేక ఎదురు చూపులు చూస్తున్న ఎన్ని రోజులని ముస్తాబైన ముసురు కాలం మురిపిస్తూనే ముగుస్తుంటే వసంతకాలం వర్షాకాలం వైనం గానే గడిసిపాయే నీటి చుక్కలకై నీలి ఆకాశంలో పక్షులు చెలిస్తుంటే చూపర్లంత చూడలేక చులకన మాటలే సునామి మీదనే నెర్రెలు బారిన నేలను చూసిన రైతన్న గుండె బాదుకుంటే ఉండలేక ఊరోళ్లంతా కప్పతల్లికి కడుపు నింపిరే వేసిన విత్తనాలు వెంపర్లాడుతూ మొలకెత్త లేనంటుంటె మొలిసిన మొలకలన్నీ మొర్రో అంటూ మొత్తుకుంటున్నాయి కాలంలేక కార్తులన్నీ కనుచూపుల్లో కదిలి పోతుంటే ఏవుసం పని ఎక్కడ లేక ఎదురు చూపులే మిగిలిపాయే ప్రకృతిని పసిగట్టలేమని పరులంతా పలుకుతూ ఉంటే పగ పట్టిన ప్రకృతి ఏమో పరిణామమే క్రమమైపాయే ఎటు ఎక్కడ చూసినా ఎలినినో ఎగతాళి చేస్తుంటే వానదేవుడు వర్షము చూపక కరుణించే వారే కరువైపాయే ఏగేది ఎట్లా ఎలినినోపట్ల మీ నాను డా. తూము నర్సయ్య కవి రచయిత వ్యాఖ్యాత. సెల్.నెం.9849081437

# "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

## స్వరక్షణ, ఖరీఫ్-2026 పంటల బీమాపై శాస్త్రీయ వివరణ



నార్పల,జూలై 14: రైతులకు వ్యవసాయ శాఖ పథకాలు,సస్యరక్షణ చర్యలు మరియు ఖరీఫ్-2026 పంటల బీమా గురించి అవగాహన కల్పించేందుకు నార్పల మండలంలోని హెచ్.శోధనపల్లి మరియు గంగనపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లో ప్రస్తుతం సాగులో ఉన్న వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల్లో వచ్చే చీడపీడలు,తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఎంటమాలజీ శాస్త్రవేత్త డా. కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ..వ్యవసాయ,ఉద్యానవన పంటల్లో సమగ్ర సస్యరక్షణ విధానాలు,చీడపీడలు మరియు తెగుళ్లను ముందస్తుగా గుర్తించే విధానం,వాటి నివారణకు శాస్త్రీయ పద్ధతులు,అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించడం గురించి రైతులకు విపులంగా వివరించారు.ఖరీఫ్-2026 పంటల బీమా పథకంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు.పంటల బీమాలో నమోదు చేసుకునే విధానం,అర్హత ప్రమాణాలు,నమోదు గడువులు,అవసరమైన పత్రాలు,పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు మరియు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు లభించే రక్షణ గురించి వివరించారు.అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా పథకంలో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.రైతులు తమ పంటలను నిరంతరం పరిశీలిస్తూ,చీడపీడలు లేదా తెగుళ్ల లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు లేదా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి.చన్న వీరస్వామి,వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రసాదు,గంగులయ్య,ఈశ్వర్ రెడ్డి,రైతు సేవా కేంద్రాల అధికారులు మాలతి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కల్యాణలక్ష్మి" అమల్లో కీలక మార్పులు, ఇక నుంచి - మార్గదర్శకాలు..!!



చిన్నంబావి జూలై 14:తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమల్లో కీలక మార్పులకు సిద్ధమవుతోంది. ఈ మేరకు కొత్త ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఈ పథకం కింద ఇక నుంచి చెక్కులు కాకుండా నేరుగా అర్హత ఉన్న లబ్ధిదారుల ఖాతాల్లో ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద నిధులు జమ చేయాలని భావిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక.. ఆమోదం కోసం కొత్త విధానం అందుబాటులోకి తీసుకురానుంది.తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమల్లో కొత్త విధానం అమలు చేసేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటి వరకు ఈ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందిస్తున్న రూ.1,00,116 ఆర్థిక సాయాన్ని ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ఆలోచన చేస్తోంది. ఈ రెండు పథకాలకు డీబీటీ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. లబ్ధిదారులు తమ దరఖాస్తు ఆన్ లైన్ లో చేసేందుకు వీలుగా కొత్త పోర్టల్ ను తీసుకొస్తోంది. అదే విధంగా ఆమోద ప్రక్రియను ఆన్ లైన్ విధానంలోనూ పూర్తి చేయనుంది. దీని ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు ఉన్న లబ్ధిదారులకు వగంగా పథకం నిధులు జమ అయ్యే విధంగా మార్పులు తీసుకొస్తోంది. ప్రస్తుతం ఎమ్మార్వో, ఆర్డీవో స్థాయిలో వెరిఫికేషన్ ఆలస్యం కావడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

# పప్నర్పీరు అంబేద్కర్ గురుకులంలో ఐఐటీ/నీట్ స్పాట్ అడ్మిషన్లు

## 16న అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు

## ఖాళీ సీట్ల వివరాలు వెల్లడించిన ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ

నార్పల,జూలై 14 (బి.పప్నర్పీరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికల) ఐఐటీ/నీట్ కోచింగ్ సెంటర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 16వ తేదీన (గురువారం)స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.పేద విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక రెసిడెన్షియల్ క్యాంపస్‌లో ఇంటర్‌తో పాటు ఉచితంగా ఐఐటీ,నీట్ శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.గత కొన్నేళ్లుగా ఈ కేంద్రం ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని వివరించారు.జూనియర్ ఎంపీసీ (మొత్తం 05 సీట్లు): ఎస్సీ-2, ఎస్సీ-3 కేటగిరీలలో కలిపి 04 సీట్లు, ఎస్టీ కేటగిరీలో 01 సీటు ఖాళీగా ఉన్నాయి.(బీసీ, ఓసీల్లో సీట్లు లేవు).జూనియర్ బైపీసీ (మొత్తం 21 సీట్లు): ఎస్సీ-2, ఎస్సీ-3 కేటగిరీలలో కలిపి 18 సీట్లు,ఎస్టీ కేటగిరీలో 02 సీట్లు,ఓసీ కేటగిరీలో 01 సీటు ఖాళీగా ఉన్నాయి.పదవ తరగతి (మార్చి 2026) పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన వారు,జేఈఈ ఎంట్రన్స్ రాసిన అభ్యర్థులు,ఇంప్రూవ్‌మెంట్/వాయిదా పరీక్షలు రాసి అర్హత మార్కులు సాధించిన విద్యార్థులు ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులు.అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈనెల 16న ఉదయం 10 గంటలకు బి.పప్నర్పీరు గురుకులం క్యాంపస్‌కు హాజరుకావాల్సి ఉంటుంది.వచ్చిన విద్యార్థుల టెన్త్ క్లాస్ మెరిట్ (మార్కులు) ఆధారంగా మాత్రమే ఈ ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కొత్తకోటలో "నో ఫ్లయింగ్ జోన్"" అమలు

## డ్రోన్లు, బెలూన్లు, పారామోటార్లు, రిమోట్ కంట్రోల్ తో ఎగిరే పరికరాల వినియోగంపై తాత్కాలిక నిషేధంభద్రతా చర్యల్లో భాగంగా ప్రత్యేక ఆంక్షలు -- ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు



వనపర్తి జిల్లా ప్రతినిధి 14 జూలై మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అత్యున్నత భద్రతా ఏర్పాట్లలో భాగంగా తేదీ 15-07-2026 (బుధవారం) కొత్తకోట పట్టణ పరిధిని తాత్కాలికంగా "నో ఫ్లయింగ్ జోన్" గా ప్రకటించినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డ్రోన్లు, కెమెరా డ్రోన్లు, బెలూన్లు, పారామోటార్లు, రిమోట్ కంట్రోల్‌తో ఎగిరే పరికరాలు, ఇతర మానవరహిత వైమానిక పరికరాలను సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వినియోగించడం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల భద్రత దృష్ట్యా ఈ ఆంక్షలు విధించాం. డ్రోన్‌లు లేదా ఇతర ఎగిరే పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేకుండా వినియోగించరాదు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి పాత స్మార్ట్‌ఫోన్లే... రేపటి ఫైటర్ జెట్లు!

## ఫోన్ల నుంచి అరుదైన మూలకాల వెలికితీతకు యత్నాలు

కొత్త ఫోన్ కొనగానే పాతదానిని చెత్త ఫోన్ అంటూ చెత్తబుట్టలో పడేయడం చాలామందికి అలవాటు. కానీ ఆ పాత ఫోన్‌లో 'రేర్ ఎర్త్ ఎలిమెంట్స్'గా పిలిచే అత్యంత విలువైన భూ అయస్కాంత మూలకాలు అత్యంత సూక్ష్మపరిమాణంలో ఉంటాయి. వాటిని విదేశాల నుంచి వేలాది కోట్లు వెచ్చించి దిగుమతి చేసుకునే బదులు ఈ పాత ఫోన్ల నుంచే సంగ్రహిస్తే? కేంద్రం ఇప్పుడు సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేస్తోంది. తద్వారా లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుందని భావిస్తోంది! "టన్ను ముడిఖనిజం నుంచి కేవలం ఒకట్రెండు కిలోల కోబాల్ట్ మాత్రమే తీయగలం. అదే టన్ను పాత బ్యాటరీల నుంచి ఏకంగా 50 నుంచి 80 కేజీల దాకా సమీకరించవచ్చు. పైగా ముడిఖనిజ కోబాల్ట్ కంటే ఇది 40 ఎక్కువ గాఢత కలిగి ఉంటుంది" అని గ్రేటర్ నోయిడా కేంద్రంగా పనిచేసే లిథియం--అయాన్ బ్యాటరీ తయారీ సంస్థ 'లోహం' రీసైక్లింగ్ హెడ్ సయ్యద్ గజన్‌ఫర్ అబ్బాస్ సాఫ్వీ చెప్పారు. "ఇప్పటికే ఎంతో శ్రమించి తయారుచేసిన స్మార్ట్‌ఫోన్ వంటి ఈ--వేస్ట్‌లో ఎంతో విలువైన ఖనిజాలుంటాయి. వాటిపై భారత్ ఇప్పటిదాకా సరైన దృష్టి సారించలేదు" అని ఈ--వేస్ట్ మేనేజ్‌మెంట్, లిథియం--



అయాన్ బ్యాటరీ కంపెనీ అట్టెరో సహ వ్యవస్థాపకుడు నితిన్ గుప్తా చెప్పారు. యుద్ధ విమానాలు అత్యంత తేలిగ్గా, అత్యంత దృఢంగా ఉండటానికి నియోడైమియం వంటి ఈ మూలకాలే కారణం. వాటిలో ఇంధనం ప్రవాహాలు, రెక్కల కదలికలు, కాక్‌పిట్‌కు కరెంటు సరఫరా చేసే జనరేటర్లను పర్యవేక్షించే సెన్సార్లకు అవే శక్తినందిస్తాయి. "భారత్ ప్రస్తుతం ఈ--వేస్ట్‌ను విదేశాలకు అనవసరంగా ఎగుమతి చేస్తోంది. అలాగాక భారత్‌లోనే భారీగా శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా ఈ--వేస్ట్‌లోని భూ అయస్కాంత మూలకాలను సంగ్రహించి యుద్ధ విమానాల తయారీకి సదీ?వినియోగం చేసుకోవచ్చు. అత్యంత అరుదైన ఖనిజాల కోసం చైనా వంటి ప్రత్యర్థి దేశాలపై ఆధారపడే దురవస్థ తొలగుతుంది" అని ముంబై కేంద్రంగా పనిచేసే శుద్ధ సాంకేతిక సంస్థ 'లీకో' సీఈవో గౌరవ్ దోల్వానీ అన్నారు.

# మనోవేదనను 'మెషీన్' చెప్పేస్తుంది

**వాయిస్ శాంపిల్స్‌ను చిటికెలో విశ్లేషించి ముందే అప్రమత్తం చేస్తున్న మెషీన్ లెర్నింగ్ మోడల్స్**

**తొలిదశలోనే మనోవ్యాధి లక్షణాలను పసిగట్టడంలో దోహదపడుతున్న సాంకేతికత**

**తాజా ప్రయోగాల్లో 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో ఫలితాలు**

**ఢిల్లీ ఎయిమ్స్ చేపట్టినపరిశోధనలో 78 శాతం కచ్చితత్వం నమోదు**



ఒకరు చెబుతున్నది నిజమో లేక అబద్ధమో లై డిటెక్టర్ టెస్ట్ చిటికెలో చెప్పేస్తుంది. నాడీ స్పందనలు, బీపీలో హెచ్చుతగ్గులు, శ్వాస తీసుకోవడంలో మార్పులను విశ్లేషించి ఆయా అంశాలను నిర్ధారిస్తుంది. అదే తరహాలో డిప్రెషన్‌ను కేవలం ఒక్క వాయిస్ శాంపిల్‌తో మెషీన్ లెర్నింగ్ చాలా వరకు కచ్చితత్వంతో తొలిదశలోనే గుర్తిస్తోంది! ఈ మేరకు సాగిన అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైంది. సంప్రదాయ చికిత్సా పద్ధతుల్లో డిప్రెషన్‌ను నిర్ధారించేందుకు వైద్యులు రోగులను కొన్ని ప్రశ్నలడిగి వారి భావోద్వేగ పరిస్థితులను అంచనా వేస్తుంటారు. అయితే ఈ పద్ధతిలో బాధితులు వారంతట వారుగా ముందుకొస్తే తప్ప వైద్య సాయం చేసేందుకు వీలు ఉండదు. దీనివల్ల చాలా సందర్భాల్లో బాధితులకు వైద్య సహాయం ఆలస్యం అవుతోంది. కానీ శాస్త్రవేత్తలు ఈ సమస్యను అధిగమించేందుకు ఏఐ సాంకేతికతను తెరపైకి తెచ్చారు. కుంగుబాటుకు గురైన వారి స్వరంలో హెచ్చుతగ్గులను మెషీన్ లెర్నింగ్ అల్గోరిథంల సాయంతో విశ్లేషిస్తున్నారు. కేవలం వాట్సాప్ ఆడియో ఫైల్స్‌ను విశ్లేషించడం ద్వారా డిప్రెషన్ బాధితుల లక్షణాలను 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో మెషీన్ లెర్నింగ్ టూల్స్ గుర్తిస్తున్నట్లు ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నారు. 25--30 సెకన్ల ఆడియో ఫైల్‌లోని స్వరంలో హెచ్చుతగ్గులు, వాల్యూమ్, స్పీచ్ రేట్ వంటి శబ్ద లక్షణాలను విశ్లేషించడం ద్వారా ఆయా వ్యక్తుల మనోవ్యథను మెషీన్ లెర్నింగ్ మోడల్స్ గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు.

### ఎయిమ్స్‌పరిశోధన ఇలా...

డిప్రెషన్‌ను ముందుగానే గుర్తించడానికి స్పీచ్ అనాలిసిస్ ఒక ఆచరణాత్మక సాధనంగా ఉంటుందా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) పరిశోధన నిర్వహించింది. ఇందులో భాగంగా పరిశోధకులు 423 మంది వాలంటీర్ల నుంచి (ప్రధానంగా 18--25 సంవత్సరాల ఏళ్ల వారు) సంతోషం, బాధలో ఉన్నప్పుడు మాట్లాడిన స్వర నమూనాలను సేకరించి విశ్లేషించారు. ఈ ప్రయోగంలో పాల్గొన్న వాలంటీర్లు వారి క్లినికల్ మానసిక ఆరోగ్య స్థితిని నిర్ధారించుకోవడానికి ప్రామాణిక మానసిక పరీక్షలను కూడా చేయించుకున్నారు. ఈ అధ్యయనంలో వారి స్వరం, స్వర స్థాయి, స్వర శక్తితో సహా వాక్పటిమ, ఉచ్ఛారణ, ఇతర గుర్తులపై పరిశోధకులు దృష్టి సారించారు. దీనిప్రకారం నిరాశతో మాట్లాడిన సందర్భాల్లో వాక్పటిమ, భావోద్వేగ స్వరం, తక్కువ స్వర స్థాయిలను గమనించారు. అలాగే వాయిస్ విశ్లేషణను క్లినికల్ డేటాతో పోల్చినప్పుడు నమూనా నాణ్యతను బట్టి మెషీన్ లెర్నింగ్ మోడల్స్‌దాదాపు 60 శాతం నుంచి 78 శాతం కచ్చితత్వంతో నిస్పృహ లక్షణాలను సరిగ్గా అంచనా వేశాయని గుర్తించారు.

### వాయిస్ నోట్స్ ద్వారా...

పీఎల్‌వోఎస్ మెంటల్ హెల్త్‌లో ప్రచురితమైన మరో నివేదిక ప్రకారం బ్రెజిల్‌కు చెందిన మానసిక వైద్య పరిశోధకుడు విక్టర్ ఒటాని నేతృత్వంలోని పరిశోధకులు... డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలు ఉన్న, అవి లేని వ్యక్తులను వేరు చేయడంలో మెషీన్ లెర్నింగ్ మోడళ్లు సహాయపడతాయా అని పరీక్షించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి నుంచి స్వల్ప వ్యవధిగల వాట్సాప్ వాయిస్ సందేశాలను రికార్డ్ చేశారు. ఆ ఆడియో క్లిప్‌ల నుంచి సేకరించిన శబ్ద లక్షణాలపై ఏడు వేర్వేరు మెషీన్ లెర్నింగ్ నమూనాలు, ప్రామాణిక క్లినికల్ ఇంటర్వ్యూలను ఉపయోగించి కుంగుబాటును నిర్ధారించారు. దీని ప్రకారం ఏఐ నమూనాలు మహిళల్లో 91.67 శాతం వరకు, పురుషులలో 80 శాతం వరకు కచ్చితత్వంతో కుంగుబాటును గుర్తించాయి.


### ఇతర ప్రపంచ అధ్యయనాలు ఏమి చెబుతున్నాయి...

ది యానల్స్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం మాటలు, స్పందనల్లోని నిరాశను గుర్తించడానికి ఏఐ--ఆధారిత వాయిస్ బయోమార్కర్ సాధనాన్ని మూల్యాంకనం చేసింది. మెషీన్ లెర్నింగ్ సాధనం 70 శాతం కంటే ఎక్కువ కేసుల్లో ఆడియో ఫైల్‌ను సమర్పించిన 25 సెకన్లలోనే మోస్తరు నుంచి తీవ్ర నిరాశలో ఉన్న బాధితుల స్వరాలను గుర్తించింది. యూఎస్, కెనడాలోని దాదాపు 15,000 మంది వయోజనుల నుంచి సేకరించిన వాయిస్ రికార్డింగ్‌లను పరిశోధకులు విశ్లేషించి అల్గోరిథం ఇచ్చిన ఫలితాలను ప్రామాణిక డిప్రెషన్ ప్రశ్నపత్రాలతో పోల్చినప్పుడు ఈ మేరకు ఫలితాలు వచ్చాయి. అయితే ఈ విధానం క్లినికల్ డయాగ్నోసిస్‌కు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు.

# వందలసార్లు చార్జ్ చేసినా... అస్సలు తగ్గని సామర్థ్యం!

**జింక్ అయాన్ బ్యాటరీ ఆవిష్కరణ**

**నీటి ఆధారిత మూలకాలతో తయారీ**



మనం ప్రస్తుతం వాడుతున్న బ్యాటరీలన్నీ మండే స్వభావమున్న రసాయనాలతో తయారు చేసినవే. వాటికి పూర్తి భిన్నంగా నీటి ఆధారిత అణువులతో రూపొందిన వినూత్న జింక్ అయాన్ బ్యాటరీని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటీరియల్స్ (సీఈఎన్ఎస్) పరిశోధకులు అభివృద్ధి చేశారు. దీంతో పునరుద్పాతక ఇంధన నిల్వ మరింత భద్రంగా, చవగ్గా, విశ్వసనీయంగా మారనుంది. ఈ విధానంలో తయారైన జింక్ అయాన్ బ్యాటరీని 500 సార్లు చార్జ్ చేసి వాడాక కూడా అచ్చం కొత్తదాని మాదిరిగా ఏకంగా 98 శాతం సామర్థ్యంతో పని చేస్తోందని పరిశోధకులు వెల్లడించారు! సౌర ఫలకాలు, విండ్ టర్బైన్ల నుంచి తయారైన విద్యుత్‌ను నిల్వచేసేందుకు దోహదపడే జింక్ భూమిపై చవగ్గా, సులభంగా, విస్తారంగా లభిస్తుంది. బ్యాటరీలో జింక్ ఒకవైపు పొరగా పనికొస్తుంది. మరోవైపు క్యాథోడ్‌గా ఏ మూలకాన్ని వాడాలనేది ఇన్నాళ్లూ సమస్యగానే మిగిలిపోయింది. ఈ సవాలుకు మాలిబ్డినం డైసలై?పడ్‌తో సీఈఎన్ఎస్ శాస్త్రవేత్తలు పరిష్కారం చూపారు. మాలిబ్డినం, సల్ఫర్‌లతో దాన్ని తయారుచేశారు. సల్ఫర్ నుంచి అత్యంత పల్చటి పొరలను అభివృద్ధి చేశారు. అవి శక్తిని నిల్వ చేసుకోవడమే గాక నిరంతరాయంగా సరఫరా కూడా చేయగలవని నిరూపించారు. నియంత్రిత వేడి వ్యవస్థ విధానం ద్వారా దీన్ని సుసాధ్యంచేశారు. దీంతో బ్యాటరీని చార్జ్ చేసినప్పుడు శక్తి సులభంగా లోపలికి వెళ్లడమే గాక అంతే సులభంగా డిశ్చార్జ్ అవుతోంది. భద్రమైన, అత్యంత సుస్థిరమైన ఆపరేటింగ్ పరిమితి అయిన 0.2--1.3 ఓల్ట్ స్థాయిని శాస్త్రవేత్తలు సాధించారు. తద్వారా బ్యాటరీ పాడవకుండా వందలసార్లు చార్జ్ చేసుకుని వాడుకోవచ్చు. చార్జింగ్ అనంతరం వాడే క్రమంలో కేవలం 0.3 శాతం శక్తి మాత్రమే వృథాగా పోతోంది. మిగతాదంతా బ్యాటరీలోనే నిల్వ ఉంటోంది. ఇలా 99.7 శాతం 'కౌలంబిక్ ఎఫీషియెన్సీ' సాధించడం విశేషం. ఈ కాయిన్--సెల్ నమూనా బ్యాటరీని ఎల్‌సీడీ టైమర్‌కు చార్జింగ్ పెట్టడం ద్వారా వాణిజ్య స్థాయిలో విజయవంతంగా పరీక్షించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికా కెమికల్ సొసైటీ 'ఎనర్జీ అండ్ ఫ్యూయల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# ముచ్చటైన మరో మూడు పక్షులు



**పసుపు చెంప పిట్ట , పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట , లీసెర్ విజిలింగ్ డక్ బేబీ**

**శేషాచల అడవుల్లో గుర్తించిన గరుడ అట్లాస్ బృందం**

**తిరుపతి ప్రాంతంలో ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు**

తిరుపతి సిటీ: తిరుపతి శేషాచల అడవుల్లో తిరుపతి నేచర్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో మరో మూడు అరుదైన పక్షి జాతుల్ని గుర్తించినట్టు గరుడ అట్లాస్ బృందం ఆదివారం వెల్లడించింది. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐజర్) బృందంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది పరిశోధకులు పక్షిజాతుల గణన, వాటి వైవిధ్యం, మనుగడ, జీవన విధానంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. 2022లో ఏర్పడిన తిరుపతి బర్డ్ అట్లాస్ ఇటీవల గరుడ అట్లాస్‌గా పేరు మార్చుకుని తిరుపతి పరిసర ప్రాంతాల్లోనూ, శేషాచల అడవుల్లోనూ సంచరించే పక్షిజాతుల డేటాను సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. విడతల వారీగా అటవీ ప్రాంతాలలో సర్వే చేపట్టి అరుదైన పక్షి జాతులను గరుడ అట్లాస్ బృందాలు కెమెరాల్లో బంధిస్తున్నాయి. తిరుపతి ప్రాంతంలో తొలిసారిగా పసుపు చెంప పిట్ట (ఇండియన్ ఎల్లో టిట్) అనే అరుదైన పక్షిని కనిపెట్టామని గరుడ అట్లాస్ ప్రతినిధులు చెప్పారు. వీటితో పాటు పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట (ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్), లీసెర్ విజిలింగ్ డక్ బేబీ వంటి అరుదైన పక్షిజాతులు తిరుపతి ప్రాంతంలో ఉండటం విశేషమన్నారు. కొండలపై నివసించే రాప్టర్ ఐన్ షాహీన్ ఫాల్కన్ పక్షులు సైతం తిరుమల ఘాట్ రోడ్డులో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని తెలిపారు.

**ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు**

మానవ సమాజంతో పక్షిజాతుల అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు ఐజర్ బృందంలో పరిశోధకుడైన హరీష్ పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తమ బృందాలు ఇప్పటివరకు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 55 వేల పక్షుల గమనాలను పరిశీలించాయని చెప్పారు. ఇందులో 274 పక్షిజాతులు ప్రకృతిలో మమేకమై ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 5 ఎడిషన్లలో పక్షి జాతుల డేటాను సేకరించామని, వాటిని పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేశామని తెలిపారు. ఆయన వెంట పుష్యామిత్ర, టీఎన్ఎస్ ప్రతినిధి పి రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

# దమ్ముంది.. దన్ను కావాలి

**ఇప్పటికైతే మనది 10వ స్థానం**

**ఏఐ మేధోనిధి.. ఇండియా!**

**మెరికలున్నా సదుపాయాల్లేవు**

**నైపుణ్యం ఒక్కటే సరిపోదు**

**సూపర్ కంప్యూటర్‌లు... భారీ పెట్టుబడులు అవసరం**

**ఏఐ సదస్సు చూపిన 'ఇంపాక్ట్'**



ఢిల్లీలో ఐదు రోజుల ఐఏ ఇంపాక్ట్ సదస్సు ఇటీవలే ముగిసింది. ఇండియా ఈ సదస్సును మొదటిసారి నిర్వహించింది. ప్రపంచ దేశాల నాయకులు ఇందులో పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలపై అంతా దృష్టి పెట్టారు. ఇండియాకైతే ఇది ఒక కీలకమైన సందర్భం. మన ఏఐ వ్యవస్థలో ఉన్న బలాలు, పూరించుకోవలసిన లోట్లను ఈ సదస్సు స్పష్టం చేసింది.

### నిపుణుల సంఖ్యలో రెండో స్థానం

ఏఐ రంగంలో మెరికలు ఉన్న దేశంగా ఇండియా పేరు పొందింది. కానీ మౌలిక సదుపాయాల విషయంలో వెనుకబడి ఉంది. 2024 'టార్టాయిస్ గ్లోబల్ ఏఐ ఇండెక్స్' ప్రకారం, ఏఐ సామర్థ్యంలో ఇండియా ప్రపంచంలో 10వ స్థానంలో ఉంది. ఏఐ నిపుణుల సంఖ్యలో మాత్రం 2వ స్థానంలో నిలిచింది.

### సౌకర్యాలలో 68వ స్థానం

ఏఐ ఆపరేషన్స్‌లో ఇండియా 3వ స్థానంతో మంచి ప్రతిభ కనబరిచింది. అయితే కంప్యూటింగ్ పవర్, ఇతర సౌకర్యాల విషయంలో 68వ స్థానంలో ఉంది. ఈ కారణంగా అమెరికా, చైనాతో పోటీ పడటం భారత్‌కు కష్టం కావచ్చన్న అభిప్రాయం ఏఐ పరిశ్రమలో వ్యక్తం అవుతోంది.

### ఉన్నది కొన్నే సూపర్ కంప్యూటర్‌లు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత శక్తివంతమైన 500 సూపర్ కంప్యూటర్లలో ఇండియా వాటా కేవలం 1 శాతం మాత్రమే. అంటే, ఏఐకి కావలసిన కంప్యూటింగ్ సామర్థ్యం మన దగ్గర చాలా తక్కువగా ఉంది. అమెరికా ఈ విషయంలో చాలా ముందుంది. ప్రపంచంలోని మొత్తం సూపర్ కంప్యూటర్లలో 35 శాతం సిస్టమ్‌లు, దాదాపు 48 శాతం కంప్యూటింగ్ సామర్థ్యం అమెరికా దగ్గరే ఉంది.

### ట్రైనింగ్ డేటాలో 3 శాతం వాటా

ఏఐ ట్రైనింగ్ డేటా రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడులలో భారతదేశం వాటా కేవలం 3 శాతం మాత్రమే. అంటే, మన దేశానికి చాలా తక్కువ పెట్టుబడులు అందుతున్నాయి. ఈ విషయంలో అమెరికా 56 శాతంతో అందరికంటే ముందుంది. ఆ తర్వాత చైనా 17 శాతంతో, ఐరోపా సమాఖ్య దేశాలు 15 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### ప్రపంచాన్ని శాసించగలమా?

మన దగ్గర అద్భుతమైన తెలివితేటలు కలిగిన నిపుణులు ఉన్నారు. కానీ, ఆ తెలివితేటలకు తగ్గట్టుగా శక్తివంతమైన కంప్యూటర్లు, భారీ పెట్టుబడులు తోడవాల్సి ఉంది. అమెరికా, చైనా వంటి దేశాలతో పోటీ పడాలంటే, కేవలం సాఫ్ట్‌వేర్ నైపుణ్యం మాత్రమే సరిపోదు; సొంతంగా డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లను పెంచుకోవాలి. అప్పుడే ఇండియా ఏఐ ప్రపంచాన్ని శాసించ గలుగుతుంది.

**హెచ్.పి.సి. సిస్టమ్ : హై పెర్ఫార్మింగ్ కంప్యూటింగ్ (యంత్ర సామర్థ్యం)**

**హెచ్.పి.సి. కెపాసిటీ : హై పెర్ఫార్మింగ్ కెపాసిటీ (శక్తి సామర్థ్యం)**

**హెచ్.ఐ.సి.: హై ఇన్‌కం కంట్రీస్; యు.ఎం.ఐ.సి.: అప్పర్ మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

**ఎల్.ఎం.ఐ. సి. : లోయర్--మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.